Whatsapp No: 9440662699

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సంపుటి : 2 సంచిక 34, పేజీలు 8 రూ. 2/-

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక

సోమవారం 15- ఆదివారం 21, మే 2017



## రాజధాని నిర్మాణంలో మరో ముందడుగు

**రా.వా ప్రతినిధి- అమరావతి :** రాజధానిలో మరో కీలకఘట్టానికి ఈ నెల 15 తెరలేవనుంది. సింగపూర్ మంత్రి ఈశ్వరన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల సమక్షంలో ఎంఓయు ఖరారు చేసుకొని రాజధానిలో కేటాయించిన భూమి పత్రాలను ఆరోజు సింగపూర్ ప్రతినిధులకు అప్పగించనున్నారు. ఉద్దండరాయునిపాలెం, లింగాయపాలెం, మందడం గ్రామాల్లో 1695 ఎకరాలు సింగపూర్ కన్సార్టియంకు దశలవారీగా కేటాయించనున్నారు. 15న 655 ఎకరాలు కేటాయిస్తూ భూమి పత్రాలు అప్పగిస్తారు. అదే రోజు ఉద్దండరాయునిపాలెం వద్ద భారీ

- సింగపూర్ కన్సార్టియంతో ఎంఓయు
- ఉద్దండరాయునిపాలెంలో పూజలు, బహిరంగసభ

బహిరంగసభ జరగనుంది. ఇప్పటికే అధికారులుసభ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. సింగపూర్ మంత్రి, ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు మధ్యాహ్నం 2.54 నుంచి 3.45 మధ్యలో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. రాజధానిలో కీలకమైన ప్రభుత్వ భవనాలు, శాసనసభ, శాసన మండలి, సెక్రటేరియట్ నిర్మాణాలకు అంకురార్పణ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే వాణిజ్య రాజధాని నిర్మాణానికి ఈ భూములు కేటాయిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రాజధాని నిర్మాణాల డిజైన్లను నార్మన్ పోస్టర్ సంస్థ రూపొందించింది. డిజైన్లను ఖరారు చేయవలసిన ఉంది. డిజైన్ల ఎంపికకు మంత్రి వర్గ ఉప సంఘ సభ్యులుగా యనమల రామకృష్ణుడు, నారాయణ, నారా లోకేష్, నక్కా ఆనందబాబులను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు ప్రభుత్వ కార్యదర్శుల కమిటీ కూడా డిజైన్ల ఎంపికలో ముఖ్య భూమిక పోషించనుంది. డిజైన్ల ఖరారుకూడా ఈ వారంలోనే పూర్తి చేయనున్నట్లు సమాచారం.

## బీజేపీతో జగన్ దోస్త్




**న్యూఢిల్లీ :** బీజేపీకి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ జై కొట్టారు. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఎన్డీయే కూటమికి సంపూర్ణ మద్దతు ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగితే మరీ మంచిదని అభిప్రాయపడ్డారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న జగన్ ప్రధానమంత్రి నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..' అగ్రిగోల్డ్ అంశంపై సీబీఐ విచారణ ఆదేశించాలని ప్రధానిని కోరాం. మిరపరైతులను ఆదుకోవాలని.. క్వింటాకు ప్రస్తుతం ఇస్తున్న రూ.5 వేలను రూ.8 వేలకు పెంచాలని కోరాం. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరాం. ప్రత్యేక హోదా, భూసేకరణ బిల్లు అంశాలు తప్ప మిగిలిన అన్నింటిలోను బీజేపీకి పూర్తి మద్దతు ఇస్తాం. ప్రజలకు మంచి జరిగే అన్ని అంశాల్లోనూ కేంద్రానికి తోడుగా ఉంటా. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అవినీతిపై ప్రధానికి వివరించారు. ఏపీలో జరుగుతున్న అవినీతి దేశంలో మరెక్కడా లేదని పేర్కొంటూ... చంద్రబాబుపై అవినీతిపై రాసీన పుస్తకాన్ని ప్రధానికి స్వయంగా అందజేశాం' అని జగన్ తెలిపారు. చంద్రబాబులా తాము అనైతిక రాజకీయాలకు పాల్పడమని.. ఏదైనా నేరుగానే చేస్తామని జగన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జైలులో పెట్టింది. చంద్రబాబులా అనైతిక రాజకీయలు చేయం. నేరుగా చేస్తాం. ప్రత్యేక హెూదా ఎవరిస్తే వారికే మద్దతిస్తామని చెప్పాం. ఆ మాటకు కట్టుబడి ఉన్నా అని జగన్ స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి అమెరికా ప్రయాణ ఘట్టాలు

**యు**.ఎస్.ఏ. బిజినెస్ కౌన్సిల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఛీఫ్ మినిష్టర్ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధానం చేసింది. ఈ అవార్డును సిస్కో కంపెనీ అంతర్జాతీయ హెడ్ జాన్ బాంబర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు యు.ఎస్.ఏ.బి.సి .రెండవ వార్షిక సదస్సులో ఇచ్చారు. అనంతరం సదస్సులో సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పర్మేషనల్ జర్నీ టువార్డ్స్ ఎ హ్యాపీ స్టేట్ అనే అంశం పై మాట్లాడారు.

- పెట్రాకార్ఫ్ కంపెనీకు టెక్ మహేంద్రా భవనం కేటాయించమని ఎపిఐఐసికి ముఖ్యమంత్రి ఆదేశం. దీంతో 500 మంది ఉద్యోగాలు కల్పించనున్న పెట్రోకార్ఫ్
- వీసాకార్డ్ కంపెనీ సీనియర్ ఉపాధ్యక్షుడితో సి.ఎం. భేటీ.
- ఇంటర్ నేషనల్ ఎడ్యుకేషనల్ కంపెనీ బెల్ కర్వ్ ల్యాబ్‌తో చంద్రబాబు భేటి. ఈ సంస్థ వర్క్



**సిస్కో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జాన్ చాంబర్స్ నుంచి ట్రాన్స్‌ఫర్మీటివ్ ఛీఫ్ మినిష్టర్ అవార్డు అందుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

రెడీ కమ్యూనిటీస్‌పై ఎ.పీలో కార్యకలాపాలు చేయటానికి సిద్ధం.

- మొబిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రూపు సి.ఎం.డి.తో సీఎం సమావేశమై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణాల్లో సహకరించాలని కోరారు.
- ఇండియన్ అమెరికన్ వెంచర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లాతో జరిగిన సమావేశంలో ఏపీలో స్టాటప్ ప్రోత్సాహానికి అవసరమైన వ్యవస్తను రూపొందించటంలో సహకారం అందించమని సీ.ఎం. కోరారు.
- నూటనిక్స్ సీఈఓ ధీరజ్‌పాండే క్లౌడ్ హబ్‌గా ఏపీని మార్చేందుకు రెండునెలల్లో ప్రాజెక్టు రిపోర్ట్ తీసువస్తామన్నారు.
- షికాగో తెలుగు అసోసియేషన్ సమావేశంలో 2022 సంవత్సరంనాటికి దేశంలో మొదటి మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని నిలుపుతామని షికాగో తెలుగు అసోసియేషన్ లో పేర్కొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఇల్లినాయిస్ 7వ జిల్లా అమెరికా ప్రతినిధి డే.వి.కె.డేవిస్ లైట్‌ఆఫ్‌దలైఫ్ 2017 అవార్డును ముఖ్యమంత్రికి అందజేశారు.
- యాపిల్, సిస్కో, గూగుల్ క్వాల్‌కమ్, ఎం.మోసెర్,జోహో,ఫ్రాంక్లిన్ టెంపుల్‌టర్న్ కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు సుముఖత చూపించాయి.
- ఈ వీఎక్స్‌సోల్యూషన్స్

- మిగతా 2 లో




## ఏపీ పోలీస్ కంప్యూటర్లు హ్యాకింగ్

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లోని పోలీస్ నెట్‌వర్కింగ్‌పై హ్యాకర్స్ మరోసారి పంజా విసిరారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని 25 శాతం పోలీస్ స్టేషన్లలో నెట్‌వర్క్ పనిచేయడం లేదు. విజయనగరం, విశాఖ, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, చిత్తూరు, తిరుపతితో పాటు పలు పోలీస్ స్టేషన్లలో నిన్న సాయంత్రం నుంచి కంప్యూటర్లు పని చేయడం లేదు. దీనిపై తిరుపతి వెస్ట్ జోన్ పీఎస్‌లో శనివారం సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు అయింది.విండోస్ వాడుతున్న కంప్యూటర్లు హ్యాక్ అయినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు...సాంకేతిక సమస్యను డీకోడ్ చేసే పనిలో పడ్డారు. ఏపీ డీజీపీ సాంబశివరావు మాట్లాడుతూ తన కంప్యూటర్ హ్యాక్ కాలేదని, తాను ఆండ్రాయిడ్ వెర్షన్ వాడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ఒక్క ఏపీలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 దేశాల్లో కంప్యూటర్లు హ్యాక్ అయిన విషయం తెలిసిందే.

**నా కంప్యూటర్ హ్యాక్ కాలేదు : డీజీపీ సాంబశివరావు**

తన కంప్యూటర్ హ్యాక్ కాలేదని ఏపీ డీజీపీ సాంబశివరావ విజయవాడలో

- మిగతా 2 లో



# రాజధాని వార్తలు

కలం

## 'స్పీడు' కట్టడి చేయాలి

హైదరాబాద్ రింగ్‌రోడ్డును నిర్మించిన కారణాలు వేరు.. జరుగుతున్న పరిణామాలు వేరు.. ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా ప్రయాణం సౌకర్యవంతంగా జరగాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన రింగురోడ్లపై స్పీడు కంట్రోలు లేకుండా ప్రమాదాలు కొనితెచ్చుకొన్న యువత, తల్లిదండ్రులకు తీరని వ్యధ మిగులుస్తోంది. అందివచ్చిన కుమారులు కళ్లముందే రాలిపోతే, సేదతీరాల్సిన వయస్సులో ఘోర శిక్ష అనుభవించాల్సి రావడం ఏ తల్లిదండ్రులకైనా శాపమే...

ఆంధ్రప్రదేశ్ మంత్రి, నారాయణ కళాశాలల అధినేత పొంగూరి నారాయణ కుమారుడు నిషిత్ నారాయణ, అతని స్నేహితుడు రాజారవిచంద్రవర్మ లగ్జరీకారులో విపరీతమైన స్పీడులో వచ్చి మెట్రో పిల్లర్లకు గుద్దుకొని మరణించడం తెలుగురాష్ట్రాల ప్రజలను ఆందోళనకు గురిచేసింది. స్పీడ్ థ్రిల్స్.. బట్ కిల్స్ ..అని ఎన్నో హోర్డింగ్‌లపై చూసినప్పటికీ జీవితంలో ప్రమాదం జరిగే వరకు దీని అర్థం తెలీదు.. ప్రమాదం జరిగిన తర్వాత దీని అర్థం తెలిసినా ప్రయోజనం ఉండదు.. దేశవ్యాప్తంగా యువత రెండే విషయాల్లో బలహీనత ప్రదర్శిస్తోంది. దేశవ్యాప్తంగా రహదారి ప్రమాదాలు పెరిగి ఏటా మృత్యు ఒడికి చేరేవాళ్లు ఎక్కువ అవుతున్నప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలు వేగనియంత్రణకు కట్టుబడే విధంగా చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమవుతూ జీవితాంతం కడుపుకోత అనుభవిస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో సుమారు 10,000 కిలోమీటర్ల విస్తీర్ణంలో రోడ్డు మార్గాలున్నాయి. ప్రధాన రహదారులు 5000 కి.మీ పైగా ఉన్నాయి. ఈ దారుల్లో ప్రతిరోజూ 20-25 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నగరంలో కనీస గరిష్ఠ వేగం గంటకు 17-20 కి.మీ. మాత్రమే. వాహన రద్దీ లేని సమయంలో 40-50 కిలోమీటర్ల వరకూ వెళ్లేందుకు అవకాశం ఉంది. నగరంలోని 50 లక్షల వాహనదారుల్లో 70 శాతం మందికి డ్రైవింగ్ లైసెన్సులు లేవు. ద్విచక్ర వాహనాలు నడిపే వారిలో 80 శాతం మంది హెల్మెట్ వాడరు. రాత్రి 8 దాటితే చాలు స్నేహితులతో పబ్‌ల కెళ్లటం, స్పీడ్ డ్రైవింగ్ చేయడం నిత్యకృత్యంగా మారింది. ట్రాఫిక్ ఉల్లంఘునులపై ఏటా 25 లక్షల కేసులు పోలీసులు నమోదుచేసి, రూ.55-60 కోట్ల వరకూ జరిమానా విధిస్తున్నారు. ప్రతి సంవత్సరం మద్యం తాగి వాహనం నడిపిన 1500 మందికి జైలుశిక్ష పడుతోంది. అయినా మార్పులేదు. ఉల్లంఘనల సంఖ్య ప్రతియేటా రెట్టింపవుతోంది.

ఈ విషయంలో తల్లిదండ్రుల తప్పులేదని చెప్పలేం..ఇద్దరూ ఉద్యోగులవడం, ఒక్కరో, ఇద్దరో పిల్లలుండటం తో మంచిమార్కులొస్తే బైక్/కారు కొనిస్తాననడం,లేదంటే తనకంటే తక్కువస్థాయివారి పిల్లలు బైక్‌లు వేసుకు తిరిగితే మనపిల్లలు ఎందుకు తిరగకూడదనుకొని కొనడం కూడా ఈ ప్రమాదాలకు కారణంగా ఉంది. వారికి వయస్సుతో పాటు అవగాహన పెరిగాక ఇవ్వడం మంచిది. ఒక వేళ వాహనం ఇచ్చినప్పటికీ ఎలా దాన్ని ఉపయోగిస్తున్నాడో అజమాయిషీ చేస్తుండాలి. సినిమా నటి జయసుధ మాపిల్లలకు ఎంతగోల పెట్టినప్పటికీ బైకులు కొనివ్వలేదని చెబుతారు. అలాగే మైక్రోసాఫ్ట్ చైర్మన్, ప్రపంచంలోనే ధనవంతుడు బిల్‌గేట్స్ తన పిల్లలకు మొబైల్స్ ఇవ్వలేదని చెబుతున్నారు. మన పిల్లలకు కావాల్సిందల్లా ఇవ్వడంలోనే మన ప్రేమ చూపడం తప్పు.. వారితో సమయం గడిపి ఎలా నడుచుకోవాలో తెలియచెప్పాలి. వారికి స్నేహితులతోనే కాలం వెళ్లబుచ్చడంకాదు, కుటుంబంతో గడపడం నేర్పాలి.అప్పుడే మన పిల్లలు నిండు నూరేళ్లూ బ్రతుకుతారు.. మన జీవితం సఫలత సాధిస్తుంది.

## పౌరులు-చట్టాలు

## Law-Citizen



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram
@gmail.com

**ప్రాథమిక హక్కులు - వివరణ :**



రాజ్యాంగంలో 11 అత్యంతకీలకమైనవి ప్రాథమిక హక్కులు. సమాజంలో వ్యక్తి పాత్ర కీలకమైంది. వ్యక్తికి రక్షణ లేకపోతే సమాజానికిలేదు. అది బానిస బ్రతుకే అవుతుంది. హిట్లర్ లాంటి నియంతల పరిపాలనలో ప్రజలు ప్రాథమిక హక్కులు లేక ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవించేవారు. ముస్సోలినీ, సద్దాంహుస్సేన్, ఈదీ అమీన్- ఇలాంటి నియంతల చరిత్రలన్నీ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తాయి. మనదేశంలో 'ఎమర్జెన్సీ' పెట్టినప్పుడు కూడా ప్రజలు ప్రాథమిక హక్కుల్ని కోల్పోయారు.

ప్రజా ప్రభుత్వాల పాలనలో ప్రజలు సుఖశాంతులతో స్వేచ్ఛాయుతంగా, ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా జీవించ గలగాలి. లేకపోతే స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలకు అర్థంలేదు.

ప్రాథమిక హక్కులు - వీటి గురించి ప్రతి పౌరుడు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఏ చట్టము, ప్రభుత్వం చర్య చెల్లు బాటుకావు, ఇవి ఒక విధంగా పౌరులకు రక్షాక కవచాలు. ఇప్పుడు వీటిని తెలుసుకుందాం.

1. సమానతాహక్కు (RIGHT TO EQUALITY ARTICLES 14 TO 18)14 నుండే 18 అధికరణాల వరకు సమానతా హక్కు గురించిన అంశాలు ఉన్నాయి.

నాగరిక రాజ్యాంగంలో చట్టం ముందు అందరూ సమానమే. అయితే చట్టం ముందు అందరూ సమానమే' అనేది కాస్త వ్యతిరేక అర్థాన్ని కలిగి ఉంది.

ఏ వ్యక్తీ ప్రత్యేక సదుపాయాలనూ,మినహాయింపులనూ పొంద లేదు. దేశ చట్టాలు అందరికీ,అన్ని వర్గాల వారికీ సమానంగా వర్తిస్తాయి. అయితే, ఏ సమాజంలోనూ అందరు పౌరులు సమాన స్థాయిలో ఉండరు. వారికి గల తేడాలను బట్టి, విభజన చేయాల్సి ఉంటుంది. కాబట్టి, చట్టాల రక్షణ సమంగా ఉండాలనేది ఆమోదయోగ్య అర్థం.

అయితే, ఈ విభజన ఏకపక్షంగా ఉండకూడదు. అది ఏ ప్రయోజనం కోసం చేయబడిందో దానికి ఉపయుక్తంగా ఉండాలి.

**14వ అధికరణం** :(EQUALITY BEFORE LAW ARTICLE 14) ఈ అధికరణం ప్రకారం " భారతదేశం హద్దుల్లోపల, ప్రభుత్వం ఏ వ్యక్తికీ చట్టం ముందు సమానత్వం లేక చట్టపరిరక్షణను కలిగించకుండా ఉండరాదు.

చట్టం ముందు సమానత్వం (EQUALITY BEFORE LAW), చట్టాల సమాన రక్షణ (Equal Protection of Laws)రెండు వేర్వేరు. మొదటిది ఇంగ్లీషు చట్టాల నుండీ తీసుకున్నది. ఇది వ్యతిరేక (negative) భావాన్ని కల్గి ఉంది. అంటే వ్యక్తి హోదాకి, ఇతర స్థితి గతులతో నిమిత్తం లేకుండా (ప్రధానితో సహా) చట్టం ముందు అందరూ సమానులే. ప్రత్యేక సదుపాయం (privilege) ఉంటే - ఈ అధికరణం నుండీ మినహాయింపు లభిస్తుంది.

రెండవ వివరణ -"Equal protection of the laws, చట్టాల సమాన రక్షణ. సమాన పరిస్థితుల్లో సమానంగా పరిగణించటం సమానస్థాయి గలవారికి సమానంగా చట్టాలు వర్తింపజేయటం ఇందులోని ప్రధానాంశం. అసమానుల మధ్య ఒకే చట్టాలను వర్తింప చేయకూడదు.

14 అధికరణం కేవలం పౌరులకే కాదు. ఇతరులకూ వర్తిస్తుంది. అంటే మన దేశంలో నివసించే ఏ వ్యక్తి అయినా ఈ ప్రాథమిక హక్కును పొందవచ్చు. అలాగే చట్టప్రకారం వ్యక్తిత్వం (Juristic) గల కార్పొరేషన్ కూడా ఈ అధికరణ లాభం లభిస్తుంది.ఈ విషయాన్ని సుప్రీంకోర్టు1951 నాటి (41 కేసు) చిరన్‌జీత్‌లాల్ చౌదరి విఎస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో స్పష్టం చేసింది. ఇది గమనించాల్సిన అంశం.

**(సశేషం)**

## ఏపీ పోలీస్ కంప్యూటర్లు హ్యాకింగ్

**(మొదటిపేజీ తరువాయి)**

స్పష్టం చేశారు. తాను ఐఓఎస్ సిస్టమ్ వాడుతున్నందున హ్యాకింగ్ ఆస్కారం లేదని, విండోస్ వాడుతున్న కంప్యూటర్లే హ్యాకింగ్‌కు గురయ్యాని డీజీపీ తెలిపారు. దాదాపు వంద దేశాలపై శుక్రవారం సైబర్ దాడి జరిగిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ల వారీగా నెట్‌వర్క్‌ను హ్యాక్ చేసి, కంప్యూటర్లను లాక్ చేశారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఆన్‌లైన్ సేవలు స్తంభించాయి. లాక్ అయిన కంప్యూటర్లను అన్‌లాక్ చేయాలంటే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## 15న జీఎస్టీపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ

**అమరావతి:** దేశవ్యాప్తంగా ప్రవేశపెడుతున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) చట్టంపై ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాష్ట్ర అసెంబ్లీ శిక్షణ ఇవ్వనుంది. పార్లమెంటరీ రీసోర్సెస్ సంస్థ ఈ శిక్షణను నిర్వహించనుంది. ఈ నెల 15న (సోమవారం) ఉదయం పదకొండున్నర నుంచి ఒకటిన్నర వరకు అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి.

## నిషిత్ మరణం కలచివేసింది : చంద్రబాబు

**నెల్లూరు:** ఏపీ మంత్రి నారాయణను సీఎం చంద్రబాబునాయుడు నేడు పరామర్శించారు. ఇటీవల నారాయణ కుమారుడు నిషిత్ నారాయణ హైదరాబాద్‌లో జరిగిన రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. చంద్రబాబు మాట్లాడుతూ నిషిత్ మరణం తనను బాధించిందన్నారు. ఈ ప్రమాదం ఊహించనది అని పేర్కొన్నారు. నిషిత్ ఆత్మకు శాంతికలగాలని కోరుకున్నారు. చేతికొచ్చిన సమయంలో కుమారుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. నారాయణను అధైర్యపడవద్దని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొవాలని ఆయనకు సూచించినట్లు చెప్పారు.



అమ్మ
నా రేపటి భవిష్యత్ కోసం
నిత్యం శ్రమించే
శ్రామికురాలు
మాతృదినోత్సవ
శుభాకాంక్షలు

## తృటిలో తప్పిన ప్రమాదం

### గాయపడ్డ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే



**కడప:** ప్రొద్దుటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. వైఎస్సార్ జిల్లా పులివెందుల సమీపంలో నామాలగుండు వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాచమల్లు ప్రసాదరెడ్డి సహా ఆయన కుటుంబసభ్యులు గాయపడ్డారు. ప్రసాదరెడ్డి కుటుంబ సమేతంగా కారులో పులివెందుల మీదుగా బెంగుళూరుకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ సంఘటనలో శాసనసభ్యుడు, ఆయన కుటుంబసభ?్యలు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పులివెందుల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులను పులివెందుల ఆస్పత్రికి తరలించారు.

## సచివాలయ సందర్శకులకు మజ్జిగ పంపిణీ

**అమరావతి:** వెలగపూడి సచివాలయానికి వచ్చే సందర్శకులు వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వివిధ పనులపై సచివాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా అందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ఆటోను కూడా ఏర్పాటు చేసింది. సచివాలయం రెండో గేటు బయట నుంచి మొదటి బ్లాకు వరకు నడిచి వచ్చే సందర్శకులకు ఒక్కొక్కరికి రెండు మజ్జిగ ప్యాకెట్లను ఆటోలో ఉన్న సిబ్బంది అందిస్తున్నారు. విజయ డైయిరీ సహకారంతో రోజుకు వెయ్యి మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ముఖ్యమంత్రి అమెరికా ప్రయాణ ఘట్టాలు

**(మొదటిపేజీ తరువాయి)**

ఇన్నోవా సొల్యూషన్స్‌తో కుదిరిన ఒప్పందాల ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

- డెల్,బెల్ కంపెనీలు ఆంధ్రా వచ్చేందుకు సుముఖత.
- బి2బి డొమైన్‌లో ఆన్‌లైన్ సేవలందించేందుకు ముందుకు వచ్చిన సోర్స్ ఆర్ ఎఫ్ ఎక్స్ సంస్థ ముందుకు వచ్చింది.

# విజ్ఞతలేని ఉపాధ్యాయుల సస్పెన్షన్



**చూ**సిరమ్మంటే కాల్చివచ్చే అధ్యాపకులను కేరళ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వైద్యవిద్య ప్రవేశం కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటి ఎగ్జామ్ టెస్టు ( నీట్) కోసం కేంద్రప్రభుత్వం మార్గదర్శికాలు విడుదల చేసింది. దానిలో పొడవుచేతుల చొక్క, బెల్టు, చెవిదిద్దులు, గొలుసులు, బూట్లు, సాక్సులు వేసుకురావద్దని కోరింది. అయితే అత్యుత్సాహం ప్రదర్శించిన కొందరు ఇన్‌విజిలేటర్లు జీన్స్‌కు బటన్ ఉందని లోదుస్తులకు హుక్స్ ఉందని వాటిని తీసి వస్తేనే పరీక్షహాల్లోకి అనుమతిస్తామని హుకుం జారీ చేయడంతో ఆదరాబాదరాగా వాటిని తీసి తల్లిదండ్రులు అందించి పరీక్షహాల్లోకి పరుగెత్తారు.

వాస్తవానికి కేంద్రం ప్రవేశపెట్టిన నీట్ పరీక్షతో మధ్యతరగతి విద్యార్థులు,తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు. దేశవ్యాప్తంగా ఒకే పరీక్ష నిర్వహిస్తే అనేక విద్యాసంస్థలు స్వంతంగా నిర్వహించే, ప్రాంతీయ పరీక్షలకు హాజరుకాకుండా సమయం, డబ్బుఆదా అవుతుందనుకున్నారు. అయితే వారి సంతోషం ఎంతో సేపు నిలవ లేదు.అక్రమాలకు తావివ్వకూడదంటూ వారు ప్రవేవ పెట్టిన నిబంధనలు విద్యార్థులపాలిట శాపంగా మారాయి. లోదుస్తులకు ఉన్న లోహపు హుక్‌తో బీప్ సౌండ్ వస్తుందని అందువల్ల తొలిగించి పరీక్ష హాల్లోకి రావాలని ఒత్తిడి తెచ్చిన ఉపాధ్యాయులను ప్రభుత్వం సస్పెండు చేసింది. పరీక్షలో ఎటువంటి మోసాలకు తావివ్వకూడదనే ఉద్దేశ్యంతో డ్రస్‌కోడ్‌ను కఠినంగా అమలు చేస్తున్నామని అయితే నిషేధిక జాబితాలో 'బ్రా' లేదని అధికారులు తెలుపుతున్నారు. ముదురురంగులు వస్త్రాలు,పొడవు చేతులషర్డులు/టాప్,ఆభరణాలు,బాడ్జీలు,బూట్లు, సాక్స్‌ను మాత్రం నిషేధించామన్నారు.పరీక్షహాల్లోకి వెళ్లే విద్యార్థినిని మెటల్ డిటెక్టర్‌తో పరీక్షించగా, బీప్..బీప్ మంటూ సౌండ్ వచ్చిందని దాంతో బ్రాను తొలగించి పరీక్ష హాలులోకి వెళ్లాలని నలుగురు టీచర్లు ఒత్తిడి తేవడంతో మరేదారి లేకపోయిందని బాధిత విద్యార్థి ఎన్‌డీటీవీకి వెల్లడించింది.మరొక విద్యార్థితండ్రి మాట్లాడుతూ కుమార్తె వేసుకున్న జీన్స్ బటన్ తొలగిస్తేనే పరీక్షకు పంపు తామనడంతో గత్యంతరం లేక వారి ఆదేశాన్ని పాటించాల్సి వచ్చిందన్నారు. దీంతో మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న షాపులోకి వెళ్లి మరో డ్రస్‌ను తీసుకు వచ్చానని ఆ తండ్రి వాపోయారు. విద్యార్థులు దుస్తులు విషయంలో అవగాహన లేకుండా ఉండటంతో ఈ పరిస్థితి తలెత్తిందని కొందరు స్కూలు ప్రిన్సిపల్ చెబుతూ తాముమాత్రం ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నామన్నారు.మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేస్తున్నప్పుడు బీప్..బీప్ శబ్ధం రాగానే సంబంధిత వస్తువులను తొలగించి రావాలని చెబుతున్నామని కేరళలోని స్కూల్ ప్రిన్సిపాల్ జలాలుద్ధీన్ చెబుతున్నారు. అయితే ఉపాధ్యాయులు యంత్రాలు కాదుకాబట్టి ఎక్కడ వేటిని ఎందుకు తొలగించాలో అన్న విజ్ఞత ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఎంతో కష్టపడి చదువుకున్న పిల్లలు యాజమాన్యపు పనికిమాలిన అతి పోకడలతో విద్యార్థుల్లో ఒత్తిడి తెచ్చి వారి బుర్రను పనిచేయనీయకుండా చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రాజకీయాలకు అతీతంగా అందరూ కోరుతున్నారు.



ఎన్టీఆర్ సుజల పథకం కింద రాయపూడి లో నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంక్

## ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదువుతా



**విజయవాడ :** పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు సత్తా చూపారు. నగరంలోని కొత్తపేట అన్నపూర్ణా దేవి మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్‌కు చెందిన చీరప్ప బంగారు రాజు పదవతరగతి పరీక్షల్లో 9.8. జీపీతో ఉత్తీర్ణుడయ్యాడు. ఆల్‌రౌండర్‌గా పేరుతెచ్చుకున్న బంగారురాజు వ్యాసరచన పోటీలలో పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఏరో నాటికల్ ఇంజనీరు అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇదే స్కూలుకు చెందిన పి.భాస్కరరావు 9.7 జి.పి.ఎ., కెటివి. పవన్‌కుమార్9.7 జి.పి.ఎ, యు. రాజేశ్వరి 9.2 జి.పి.ఎ తో రాణించారు. పవన్‌కుమార్ తండ్రి మీరా రిక్షాకార్మికుడవటం విశేషం.

# మహానాడు ఇక్కడొద్దు

**విశాఖపట్నం :** టీడీపీ మహానాయుడు నిర్వహణకు ఏయూలో అనుమతించొద్దని వర్సిటీ వీసీని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఏయూ చరిత్రను, ప్రతిష్టను దెబ్బ తీసేలా రాజకీయ పార్టీల సభలకు విశ్వ విద్యాలయాల్లో అనుమతించరాదని వినతిపత్రం అందజేస్తారు.ఎంతోమంది మేధావులను తయారుచేసిన విద్యాసంస్థగా ఆంధ్రా యూనివర్సిటీకి ప్రపంచం లోనే గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్నాయని, ఇటువంటి వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ఈ నెల 27,28,29 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు ను జరపాలని యత్నిస్తున్నారన్నారు. ఈ కార్య క్రమాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. విద్యాపరమైన, పరిశోధనా పరమైన అభివృద్ధికి ఆటంకం కలిగించు మహానాయుకే కాదు ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ రాజకీయ కార్యకలాపా లకు గానీ గ్రౌండ్‌ని ఇవ్వవద్దుని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2015లో విశ్వవిద్యాలయాల్లో రాజకీయ సమావేశాలు నిర్వహించడానికి వీలులేదని ఉత్తర్వులు ఇచ్చిందని, దానిని అమలుచేయాలని కోరారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా కోసం ప్రజలందరికీ సంబంధించిన విషయమైనా యువభేరీ, జైఆంధ్రప్రదేశ్ సభలకు అనుమతి ఇవ్వలేదని, పూర్తిగా ఒక పార్టీ ఎజెండాతో నడిచే మహా నాడుకు అనుమతి ఇవ్వవద్దని కోకారు. మద్యం టెండర్లలాంటి కార్యకలాపాలకు ఆంధ్రా యూని వర్సిటీని ఇవ్వకుండా వర్సిటీ అకడమిక్ వాతావరణాన్ని కాపాడి విద్యాభివృద్ధికి సహకరించ వలపసిందిగా కోరుతున్నామన్నారు.

## ట్రిపుల్ ఐటీ ప్రవేశానికి నోటిఫికేషన్

**ధరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ జూన్ 5**

**నూజివీడు టౌన్ :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం పరిధి లోని నూజివీడు, ఇడుపుల పాయ, శ్రీకాకుళం. ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో ఆరేళ్ల సమీకృత సాంకేతిక విద్యాకోర్సుల్లో ప్రవేశానికి యూనివర్సిటీ నోటిషికేషన్ జారీ చేసింది. ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అర్హులైన అభ్యర్థులు అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులను జూన్ 5వ తేదీ నాటికి పంపాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఎస్ఎస్‌సి దానికి సమానమైన పరీక్షల్లో ప్రథమ యత్నంలో ఉత్తీర్ణులై 2017 డిసెంబరు 31వ తేదీ నాటికి 18 ఏళ్లు మించరాదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరి అభ్యర్థులకు 21 ఏళ్లు దాటరాదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా విద్యార్థులు ఏపీ ఆన్‌లైన్ సర్వీసు ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్రపతి, ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మొత్తం సీట్లలో 85 శాతం లోకల్ విద్యార్థులు, 15 శాతం ఓపెస్ కేటగిరి కోటాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా విద్యార్థులకు కేటాయిస్తారు. నాలుగు కేంద్రాల్లో వెయ్యి మంది చొప్పున నాలుగు వేల మందికి ప్రవేశం ఉంటుంది. జూన్ 15వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయి. ఆడ్మిషన్ ప్రక్రియ జూన్ 10 నుండి ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ముస్లింల ఐక్యంతోనే సమస్యలు పరిష్కారం



**రా.వా.ప్రతినిధి- గుంటూరు :** నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో ముస్లింలు అనేక సమ్యసలు ఎదుర్కొంటున్నారని ముస్లింలు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీఎస్‌పీఎఫ్ డీఐజీ జి. చంద్రగిరి ఏసురత్నం అన్నారు స్థానిక అరండల్‌పేటలోని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు సమావేశానికి సమితి జాయింట్ కన్వీనర్ షేక్ బాబావలి అధ్యక్షత వహించారు. ఏసురత్నం మాట్లాడుతూ ముస్లింలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి అర్హులైన పేదలకు లబ్దిచేకూరేలా ముస్లిం హక్కుల పోరాట సమితి కృషి చేయాలని కోరారు. ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి మాట్లాడుతూ ముస్లింలకు సబ్‌ప్లాన్ సాధించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామన్నారు. అనంతరం సమితి లోగోను డీఐజీ ఏసురత్నం ఆవిష్కరించారు. వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గులాం రసూల్ పీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వహీద్ నాయబ్ రసూలు షేక్ మీరావలి షేక్ చాంద్‌బాషా అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్ అరుణ్‌కుమార్ ఈమని చంద్రశేఖర్ గౌస్‌మొహీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ప్రభుత్వ శాశ్వత భవనాలు

**రా.వా.ప్రతినిధి-అమరావతి:** ప్రభుత్వ పాలనకు రాజధాని ప్రాంతంలో శాశ్వత కట్టడాల నిర్మాణాల ప్రక్రియ వేగంగా పుంజుకుంటుంది. ఈ నెల 15న పరిపాలనా భవనాల నిర్మాణాలకు సంబంధించిన భూమిని సింగపూర్ సంస్థలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పగించనున్నారు. రాజధాని ప్రాంతం ప్రపంచంలోనే అతి సుందర నగరంగా రూపుదిద్దుకోనుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పాలనలో అత్యంత కీలకమైన సచివాలయం,అసెంబ్లీ, హైకోర్టు,న్యాయమూర్తులు ఇర అధికారుల గృహాలకు సంబంధించిన నిర్మాణాలను నిర్మించనున్నారు. 564 హెక్టార్లలో సుమారు 7.4 కిలోమీటర్ల విస్తీర్ణంలో కోర్ క్యాపిటల్ నిర్మాణం జరుగుతుంది. సుమారు 6 లక్షల మంది నివాసం ఉండేవిధంగా గృహాలు నిర్మించనున్నారు. ఉద్దండ్రాయినిపాలెం, తాళ్లాయపాలెం మధ్యన కోర్ క్యాపిటల్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కోర్ ప్రాంతంలో అసెంబ్లీ,సచివాలయం హైకోర్టు ఉంటాయి. వీటితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల హెచ్‌ఓడీలు, రాష్ట్ర మంత్రుల నివాసాలు, సీవిక్ ప్లాజా, యాక్సిస్ నిర్మాణాలుంటాయి. పచ్చదనానికి కేరాఫ్‌గా ఈ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఉన్నతస్థాయి అధికారుల గృహాలను కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తారు. కల్చరల్ సెంటర్ సిటీ గ్యాలరీ కూడా నిర్మిస్తారు.


సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి,పరిసర ప్రాంత గ్రామస్తులకు శుభవార్త
10వ తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office,DTP, ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
94406 62699

రాజధాని వార్తలు ప్రకటనలు
• గృహము • ప్లాట్లు • మిషనరీ • వివాహాలు • కొనుగోళ్ళు • అమ్మకాలు • విద్య • ఉద్యోగం • ఉపాధి
నూతన,పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా, ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని అమరావతి ప్రాంతం
94406 62699, 96768 44442
ఈమెయిల్: info@rajadhanivartalu.com

# అన్ని సినిమాలు "బాహుబలి" కాలేవు...



బాహుబలి విజయవంతం కావడంతో సినిమారంగానికి కొత్త జబ్బు పట్టుకుంది. అదేమంటే వందల, వేల కోట్లు బడ్జెట్‌గా పెట్టి అంతకంతకు లాభాలు లాగేయవచ్చని, కాని అది అంతతేలికైన విషయం కాదు. చిరంజీవిని, శ్రీదేవిని చూసి వాళ్లలా హీరో, హీరోయిన్ అయిపోదామని చాలా మంది ఇంట్లో చెప్పకుండా ఇదివరలో చెన్నై, ప్రస్తుతం హైదరావాద్ చెక్కేస్తూ ఉంటారు. అయితే వారంతా జీవితంలో చాలా కష్టాలు అనుభవించి, విధివంచితులై బతకడానికి అనేక అక్రమ మార్గాలు ఎంచుకునేవాళ్లే ఎక్కువ ఉంటారు. వందలాదిమందిలో ఒకడే చిరంజీవి అవుతారన్న విషయం ఆతర్వాత తెలుసుకుంటారు. ఇదే ఉదాహరణ ఇప్పుడు సినీ నిర్మాత, దర్శకులకు కూడా వర్తిస్తుంది. 'మహాభారతం' సుమా వెయ్యి కోట్ల బడ్జెట్‌తో రూపొందడాకి రంగం సిద్ధమయ్యింది. అదొక్కటే కాదు, 500 కోట్ల పై బడిన బడ్జెట్‌తో 'రామాయణం' సుమాు తెరకెక్కించడాకీ సన్నద్ధమవుతున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు తమిళ దర్శకుడు సుందర్, తన కొత్త సుమా 'సంఘమిత్ర' బడ్జెట్ 125 కోట్ల నుంచి 250 కోట్ల రూపాయలకు పెంచేస్తున్నారు.. అంటే, మార్కెట్ పెరిగింది కాబట్టి, 'ధైర్యంగా ముందుకెళుతున్నాం అనుకుంటున్నాం కాని నిజానికి ఈ ఆలోచనలు అంత మంచివికావు... వెయ్యికోట్లు దాటాయని చంకలు కొట్టుకుంటున్న బాహుబలి వర్గం టికెట్ ధరలు పెంచేశారు. మళ్లీ మళ్లీ ఇలాగే పెరిగితే ప్రజలు క్యూలు కట్టి సినిమాలు చూస్తారనుకోవడం పొరపాటే... చిన్న బడ్జెట్‌లో తయారయ్యే సినిమాలు, చిన్న హీరోలు, తక్కువ థియేటర్లు, మంచి సినిమాగా గుర్తింపు తెచ్చుకొని లాభాలు తెచ్చుకునే బిచ్చగాడు, పెళ్లిచూపులు, భలేభలే మగాడివోయ్, ఎక్కడిపోతావు చిన్నవాడా.. లాంటి సినిమాలు రావాలి. పరిశ్రమపై ఆధారపడేవాళ్లకి మంచిరోజులు రావాలి. పోగొట్టుకున్న చోటే దొరకబట్టుకునే పరిస్థితి ఉండాలి. అంతేకాని ఒకే సినిమాతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పరిశ్రమలో ఎవ్వరికీ రాకూడదు...











-బోస్

# ఫ్రిజ్ వాడకం ఇలా ..!

ఆరోగ్యమే మహాభగ్యం. పది కాలాలపాటు ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే జాగ్రత్తలు తప్పనిసరి ఈ రోజుల్లో ఫ్రిజ్ వాడకం బాగా పెరిగిపోయింది. అన్నింటినీ ఫ్రిజ్‌లోకి తోసేస్తుంటారు. చాలా మంది. తర్వాత్తర్వాత నెమ్మదిగా తీసి వాడుతుంటారు. కానీ దానికీ పరిమితులున్నాయి. క్యాన్సర్ కారక రసాయనాలు పెరగకుండా, ఆహార పదార్థాలు విషతుల్యంగా మారకుండ జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే రిఫ్రిజిరేటర్ వాడకంలో జాగ్రత్తలు తీసుకుంటే ఎక్కువ కాలం మన్నుతుంది. ఆఖరి దశలో ఉన్న పదార్థాలను ఫ్రిడ్జ్‌లో అసలు పెట్టకూడదు. పదార్థాలు చెడిపోయే తరుణంలో బాక్టీరియా పెరిగి మన ఆరోగ్యాలపై ఆరోగ్యంపై ప్రభాదం చూపిస్తుంది.

- వేడి పదర్థాలను చల్లారిన తర్వాతే ఫ్రిజ్లో పెట్టాలి. అతివేడివి పెడితే లోపల ఉష్ణోగ్రత పెరిగి సూక్ష్మజీవులూ పెరుగుతాయి.
- మెటాలిక్ పాత్రలు వాడకూడదు.

రసాయనిక చర్య మూలంగా పదార్థాల రుచి మారవచ్చు. ప్లాస్టిక్ పాత్రలు వాడటం ఎంతో మేలు.

- ఫ్రిజ్‌లో ఉంచిన పదార్థాలను ఎప్పటిలోగా తిరిగి ఉపయోగించుకోవాలన్నది తెలుసుకోవాలి. ఫ్రిజ్లోనే కదా అని పదార్థాన్ని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకండి. ఫ్రిజ్లో పెట్టినంత మాత్రాన అవి చాలా రోజులు పాడవకుండా ఉంటాయనుకోవడం భ్రమ మాత్రమే. కరెంట్ పోయిన సందర్భాలు ఉంటాయి.
- గాజు, ప్లాస్టిక్ పాత్రల్లో పదార్థాలు, ద్రవాలకు పైమూతలు ఉంచి నిల్వ చేస్తే మంచిది.
- ఫ్రిజ్లోలో ఉంచిన పదార్థాలను యటకు తీసి, వేడి చేసి వాడినచో మళ్లీఅదే పదార్థాన్ని ఫ్రిజ్‌లో దాచి మరోసారి వాడాలనేతలంపు మంచిది కాదు.

ఫ్రిజ్ల్ చిందిన పదార్థాలు , గడ్డకట్టిన ఐస్ వంటి వాటిని ఎప్పటికప్పుడు శభ్రం చేయాలి. ఇలా చేస్తే లోపల ఉన్న పదార్థాలు విషపూరితం కాకుండా జాగ్రత్తపడవచ్చు.

- ఫ్రిడ్జ్‌లో పెట్టిన పదార్థాలకు మూతలు తప్పక పెట్టాలి. పదార్థాలు ఉంచిన పాత్రల మూతలు తీసివేయరాదు. అనేక పదర్థాల వాసనలు కలిసిపోయి విషవాయువులు తయారవుతాయి. ఫ్రిడ్జ్‌లో పెట్టిన పదార్థాలకు మూతలు తప్పక పెట్టాలి. పదార్థాలు






ఉంచిన పాత్రల మూతలు తీసివేయరాదు. అనేక పదార్థాల వాసనలు కలిసిపోయి విషవాయువులు తయారవుతాయి.

- తలుపును ఎక్కువసేపు తెరిచి ఉంచితే ఫ్రిజర్ లోపల ఉష్ణోగ్రత పెరిగి సూక్ష్మజీవులు వ్యాపిస్తాయి.
- ఒకసారి డీప్ ఫ్రీజర్లోంచి తీసిన పదార్థాలను తిరిగి ఫ్రీజర్లో ఉంచొద్దు. ఒకసారి బయటపెట్టిన ఆహారంపై బ్యాక్టీరియా ఎక్కువవుతుంది. అందువల్ల అవసరమైనంతరవరు తీసుకుని మిగిలింది లోపలే
- నీటి పరిమాణం ఎక్కువగా ఉండే పుచ్చకాయ వంటి వాటిని సిల్వర్‌ఫాయిల్లో ఉంచాలి. లేకపోతే నీరు అంతాపోయి, ఎండిపోవడమే కాక పోషక విలువలు కూడా మాయమవుతాయి.
- ఫ్రిజ్ ఇంజన్ కూడా విద్యుత్ అయస్కాంత క్షేత్రాన్ని సృష్టించి, రేడియేషన్‌కు కారణమయ్యే అవకాశం ఉంది.
- సామర్థ్యానికి మించి ఎక్కువ వస్తువులు ఫ్రిజ్‌లో పెట్టకూడదు.
- పచ్చళ్లు, క్రీముల వంటి వాటి ఎక్స్‌పైరీ డేట్ చూసుకొని పనికిరాని పారేయడం వంటివి చేస్తూ ఉండాలి. క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.
- ఫ్రిజ్ లో నిలువ ఉంచిన పదార్థాలు చిన్న పిల్లలకు పెట్టడం తగ్గించాలి.
- రేడియట్ హాట్‌కి సంబంధించిన వాటిని(ఉదా :స్టవ్, వాటర్ హీటర్) ఫ్రిజ్‌కి దూరంగా ఉంచాలి.
- ఫ్రిజ్ ఇంజన్ కూడా విద్యుత్ అయస్కాంత క్షేత్రాన్ని సృష్టించి, రేడియేషన్‌కు కారణమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల ఫ్రిజ్‌లో పదార్థాలు విషతుల్యాలుగా మారతాయి.
- ఫ్రిడ్జ్ వెనకాల ఎవాపరేట్ బాక్స్‌లోని నీరు తీసేటపుడు తప్పనిసరిగా కరెంట్ చెక్ చేయాలి. లేదంటే కొన్ని సందర్భాలలో షాక్‌కి గురయ్యే ప్రమాదం ఉంది.
- చికెన్, మటన్ వంటి కూరలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదు. మషాలాల వంటివి వీలైనంత త్వరగా తీసి వాడుకోవాలి.
- భోజనం చేసే ముందు మనకు కావాల్సిన మంచినీళ్ల బాటిలు, పచ్చళ్లు, పెరుగు వంటివి గంట ముందు బయటికి తీసి చల్లారాక తినడం మంచిది.
- నెయిల్‌పాలిష్లఉ, గోరింటాకులు వంటివి ఫ్రిజ్‌లో ఉంచుకోవచ్చు. కాని ఎక్కువ రోజులు ఉంచేస్తే కంటికి కనిపించని క్రిములు పెరిగే అవకాశం ఉంది.
- ఫ్రిజ్‌ను ఎంత తక్కువగా పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. ఆరోగ్యం కూడా పాడవకుండా ఉంటుంది.


శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్
అమరావతి
2017 మార్చి 10వ తరగతి
అత్యధిక మార్కులు సాధించిన మన
శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్
విద్యార్థిని - విద్యార్థులు




అత్యధిక గ్రేడ్ పాయింట్‌లు
సాధించినవారిని
అభినందిస్తున్న కరస్పాడెంట్
శ్రీ మల్లెల శ్రీనాథ్ చౌదరి

## ఫ్రాన్స్ అధ్యక్షుడిగా మధ్యేవాది

# మాక్రాన్ విజయం



పారిస్ : ప్రపంచదేశాల్లో అగ్రదేశాలసరసన నిలిచే ఫ్రాన్స్ అధ్యక్షుడిగా పిన్నవయస్కుడు ఇమ్మాన్యుయేల్మక్రాన్ (39) విజయం సాధించారు. రెండవరౌండ్‌లో జరిగిన పోలింగ్ మాక్రాన్ కి 65.68 శాతం ఓట్లు లభించాయని దేశ ఆంతరంగిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. 39 ఏళ్ల మాక్రాన్ దేశానికి 8వ అధ్యక్షుడుగా ఈ నెల 14న తేదీన ప్రమాణస్వీకారం చేస్తారు. దేశ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన వ్యక్తులలో మాక్రాన్ అత్యంత పిన్నవయస్కుడు. ఆయన ప్రత్యర్థి, మితవాది మెరిన్‌లీపెన్‌కు 34.32 శాతం ఓట్లు లభించాయి. మొత్తం 47 మిలియన్ల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరుగాక ఇతర దేశాలలో నివసిస్తున్న ఫ్రాన్స్ ప్రజలలో 75.34 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏప్రిల్ 23వ తేదీన మొదటిరౌండ్ పోలింగ్ జరిగింది. ఫ్రాన్స్ రాజ్యాంగమండలి త్వరలో ఈ ఫలితాన్ని రాజ్యాంగం ప్రకారం అధికారయుతంగా ప్రకటిస్తుంది.

### 14న ప్రమాణ స్వీకారం

రాజ్యాంగం ప్రకారం అధికారయుతంగా ఫలితాన్ని ప్రకటించిన తరువాత బహుశా ఈనెల 14వ తేదీన మాక్రాన్ ప్రమాణస్వీకరాం చేయవచ్చునని భావిస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ ల్లాండే నుంచి పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు. ఈ సంవత్సరం జూన్ 11,18 తేదీలలో రెండు దఫాలుగా ఫ్రాన్స్ పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్నాయి.

### విజయోత్సవం

అధ్యక్ష ఎన్నికలలో గెలుపొందిన తరువాత తన మద్దతదారుల సుద్దేశించి మాక్రాన్ మాట్లాడుతూ

> ప్రపంచ రాజకీయవేత్తలంతా జాతీయత,ప్రాంతీయతా భావాలు రెచ్చగొట్టి ఓట్లు రాబడుతున్న నేపథ్యంలో అందుకు విరుద్ధంగా మధ్యేయమార్గం ఎంచుకొని మక్రాన్ విజయం సాధించారు.

ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భయాలను శాంతింపజేస్తామని, ఫ్రాన్స్ ప్రజలందరినీ ఒక్కటిగా చేస్తానని మాక్రాన్ వాగ్దానం చేశారు. ఇది తనకు గొప్ప గౌరవమేకాక ఎనలేని బాధ్యతను మోపిందని ఆయన అన్నారు. అత్యంత బలహీనులను రక్షిస్తాను. అన్నిరకాల అసమానతలు, వివక్షపై పోరాడతాను. నమ్రతతో, అంకితభావంతో, కృతినిశ్చయంతో సేవలు అందిస్తాను అని మాక్రాన్ చెప్పారు. దేశ ప్రజలలో నెలకొనివున్న విభేదాలు తనకు తెలుసునని టెర్రరిజంపై పోరాటంలో ఫ్రాన్స్ ముందుపీఠాన నిలుస్తుందని మాక్రాన్ అన్నారు. పారిస్‌లోని లవ్‌రీ మ్యూజియంవద్ద విజయోత్సవం జరిగింది. ఈరోజు మీరే కాదు.. ఫ్రాన్స్ కూడా గెలిచిందని మాక్రాన్ వ్యాఖ్యానించారు. ఆయన సమీప ప్రత్యర్థి లీపెన్ మాక్రాన్‌కు అభినందనలు తెలియజేశారు.

### అభినందనల వెల్లువ

ఘన విజయం సాధించిన మాక్రాన్‌ను త్వరలో పదవీ విరమణ చేయనున్న దేశాధ్యక్షుడు ఫ్రాకోయిస్ ల్లాండె మాక్రాన్‌ను అభినందించారు. అలాగే యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు జీన్‌క్లాడ్ జంకర్ యూరోపియన్ యూనియన్ భవిష్యత్‌కు సంకేతంగా మాక్రాన్ విజయం పొందారని అన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు డొనాల్డ్ టస్క్ అభినందనలు తెలియజేస్తు ఫ్రాన్స్ ప్రజలు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ఎంపిక చేయకున్నారని అన్నారు. జర్మన్ ఛాన్సలర్ ప్రతినిధి స్టీఫెన్ సిబెర్ట్ మాక్రాన్ గెలుపును ఆహ్వానిస్తూ బలమైన ఐక్య ఐరోపాకు ఈ విజయం దోహం చేస్తుందని అన్నారు. జర్మనీ విదేశాంగ మంత్రి సిగ్మర్ గాబ్రియెల్ మక్రాన్‌కి అభినందనలు తెలియజేశారు. బ్రిటన్ ప్రధానమంత్రి థెరిసా మే మాక్రాన్‌ను అభినందించినట్లుగా ఆమె ప్రతినిధి తెలియజేశారు. మాకు సన్నిహిత మిత్రదేశాల్లో ఫ్రాన్స్ ఒకటి, నూతన అధ్యక్షుడితో అనేకరంగాలలో కలిసి పనిచేస్తాము. అని థెరిసా పేర్కొన్నట్టు ఆ ప్రతినిధి వెల్లడించారు. స్కాట్ లాండ్ ప్రధానమంత్రి నికొలా స్టర్జియన్ మితవాదంపై నిర్ణయాత్మకమైన విజయం ఇదని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన అభినందన సందేశంలో ఆయనతో కలిసి పనిచేసేందుకు తాను ఎదురుచూస్తున్నట్లుగా పేర్కొన్నారు. యూరోపియన్ పార్లమెంటు అధ్యక్షుడు ఆంటోనియో తజని అభినందనలు తెలియజేస్తూ యూరోపియన్ యూనియన్‌లో మాకు మరో నమ్మకమైన ఓటు లభించింది అని అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభినందనలు తెలియజేస్తూ ప్రపంచంలో శాంతికి, అభివృద్ధికి, బాధ్యతను కలసి వ్యూహాత్మక భాగస్వామ్యం నెలకొల్పుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని జిన్‌పిన్ అన్నారు. జపాన్ ప్రధాని షింజొఅబే మక్రాన్‌కు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలియజేసిన వారిలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడీవ్, ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం టర్న్‌బుల్‌చ గ్రీసు ప్రధానమంత్రి అలెక్సిస్ సిప్రాస్, స్పెయిన్ ప్రధానమంత్రి మరియునో రెజాయ్, ఐర్లాండ్ ప్రధానమంత్రి ఎండాకెన్నీ, న్యూజిలాంగ్ ప్రధాని బిల్ ఇంగ్లీషు, బ్రెజిట్ అధ్యక్షుడు మైకేల్ టెమర్ తదితర దేశాల నేతలు వున్నారు.

### మక్రాన్ గురించి

మాక్రాన్ ఫ్రాన్స్ ఈశాన్య ప్రాంతంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. పారిస్ నంటెర్రీ యూనివర్శిటీనుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. అలాగే పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌నుంచి పబ్లిక్ అఫైర్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. నేషనల్ స్కూల్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణపొంది అనంతరం సివిల్ సర్వీసులో చేరారు. 2004-2008 మధ్యకాలంలో ఆర్థిక వ్యవసహారాల మంత్రిత్వశాఖలో ఫైనాన్స్ ఇన్‌స్పెక్టరుగా పనిచేశారు. 2008 నుండి 2012వరకు రోత్‌చిల్డ్ & బ్యాంక్‌వద్ద ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకరుగా పచిచేశారు. 2014లో ఫ్రాంకోయిస్ ల్లాండె ఎన్నికల ప్రచారం ఆయన సలహాదారుగా పనిచేశారు. 2016 ఏప్రిల్‌లో ఎన్‌మార్చ్ అనే నూతన రాజకీయ పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించిన 4 నెలల తరువాత ప్రభుత్వ ఉద్యోగనికి రాజీనామా సమర్పించారు. 2016 నవంబరులో తాను అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు.

#### టీచరే సతీమణి

ఆయన సతీమణి పేరు బ్రిగెట్టీ ట్రాంగ్‌నెయుక్స్. ఆమె వయస్సు 64 సంవత్సరాల మాక్రాస్‌కి హైస్కూలులో ఆమె టీచరుగా పని చేశారు. మాక్రాన్‌కంటే ఆమె 25 ఏళ్ళ పెద్దది. 2007లో వీరిరువురు వివాహం చేస్తుకున్నారు.

### మక్రాన్‌కు పెను సవాళ్లు

ఫ్రాన్స్ ప్రజలు మితవాదడాడిని సమగ్రంగా తిరస్కరించారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వ విలువల కోసం నిలబడిన జాతి భావన మూలాలకే తీవ్ర సవాలుగా మక్రాన్ ప్రత్యర్థి మెరైన్ లీపెన్‌ను ఫ్రాన్స్ ప్రజలు చూశారు. మక్రాన్‌కు లభించిన ఓట్ల శాతాన్నిబట్టి చూస్తే, ఫ్రాన్స్ జాతి నిలబడిన ముఖ్యమైన విలవల పరిరక్షణకోసం ఓటర్లందరూ మక్రాన్‌కు మద్దతగా మితవాద ప్రత్యర్థి లీపెన్‌కు వ్యతిరేకంగా సంఘటితమైనట్లు స్పష్టమవుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విదేశీయులకు వ్యతిరేకంగా దేశీయతకు రెచ్చగొట్ట ట్రంప్ విజయం సాధించగా, దాని ప్రభావం ఫ్రాన్స్‌లోనూ, యూరప్‌లోని ఇతరచోట్ల పడలేదు. వాస్తవంగా, మక్రాన్-లీపెన్‌ల మధ్య ఎన్నికల పోరాటాన్ని దోపిడిచేసే ద్రవ్య పెట్టుబడ- విదేశీ వ్యతిరేక జాతీయతవాదం మధ్య విదేశీ వ్యతిరేక జాతీయవాదం మధ్య పోరాటం పలువురు పరిశీలకులు విశ్వసించారు.

అంతిమ రౌండ్‌లో వామపక్ష, ఉదారవాదుల ఓట్లన్నీ కూడా యువ ఉదారవాద మక్రాన్ పక్షానే సమీకృతమయ్యాయి. వాస్తవికంగా ప్రాథమికంగా అధ్యక్ష ఎన్నికలపోటీ ఎన్నో దశాబ్దాలపాటు ఫ్రాన్స్ రాజకీయ వ్యవస్థలో ఆధిపత్యాన్ని చేలాయించిన సోషలిస్టులు- కనర్వేటివ్‌ల మధ్యనే నెలకొంది. కానీ దశలవారీగా జరిగిన ఎన్నికల్లో ఆ రెండూ తుడిచిపెట్టుకుపోయి మితవాద వ్యతిరేకమధ్యేవాది మక్రాన్ వెనుకే అత్యధిక సంఖ్యలో ఓటర్లు సంఘటతమయ్యారు. ఆర్థిక మాంద్యంతో మునుపెన్నడులేని విధంగా యూరప్ తీవ్ర గందరగోళంలో వుంది. కొన్ని దేశాలను, వర్గాలను ప్రధాన స్రవంతిలోనూ, అనేక దేశాలను పక్కన బెట్టిన ఆధిపత్య ప్రపంచీకరణపై క్రియాశీలంగా స్పందించడానికి బదులుగా యూరప్ ఖండంలో యూద్దోన్మాద లక్ష్యాలు పెరగడాన్ని చవిచూస్తున్నాయి. కాగా, యూరోజోన్‌ను ఐక్యంగా వుంచే సంస్థలను బలోపేతం చేస్తానని తన ఎన్నికల ప్రణాళికలో అధ్యక్షుడిగా ఎనికైనా మక్రాన్‌హామీ యిచ్చినందున ఫ్రెగ్జిట్ అవకాశాల భయాలు ప్రస్తుతానికి కనీసం రద్దవుతాయని పరిశీలకులు భావిస్తున్నారు.

అపాయకరమైన ప్రపంచీకరణ కరణంగా అసమానతలు తలెత్తడంతో మితవాద జాతీయవాదం క్రమంగా పెరిగిందన్న వాస్తవాన్ని మక్రాన్ విస్మరించరాదు. ఫ్యాకరీలు, ఇతర సేవలలో ఉపాధులు కోల్పోయిన పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వున్న వారి భయాందోళనలను తొలగించవలసిన కర్తవ్యం నూతన అధ్యక్షుడిపైవుండి. అయితే, రాజ్యాంగబద్ధంగా ఫ్రెంచి అధ్యక్షుడు శక్తివంతుడైనప్పటికీ, రాజకీయంగా పార్లమెంటు మద్దతు లేకుండా ఆయన సంస్కరణలను చట్టలుగా రూపొందించలేడు. జూన్ 11,18 తేదీల్లో ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికలు జరుగునున్నాయి. ఈ ఎన్నికల్లో మక్రాన్ స్థాపించిన 'ఎన్‌మార్చ్' పార్టీకి మెజారిటీ లభించనప్పుడే యన తన కర్తవ్యాలను అమలు చేయడానికి అవకాశంవుంది. కనుక ఆయన ముందు పెద్ద సవాలు నిలిచివుందని భావించాలి. జరిగిన విజయోత్సవ సభలో మక్రాన్ మాట్లాడుతూ, అత్యంత బలహీనులను రక్షిస్తానని, అన్ని రకాల అసమానతలు, వివక్షపై పోరాడతానని, కృతనిశ్చయంతో సేవలందిస్తానని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటంతో ఫ్రాన్స్ ముందుంటుందనికూడా మక్రాన్ ప్రకటించారు.

మక్రాన్ ప్రత్యర్థి లీపెన్ ఓటమికి ఫ్రెంచ్ కమ్యూనిస్టుపార్టీ కృతనిశ్చయంతో పనిచేసింది. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ మక్రాన్‌కుమించి దార్శనీకతతో వుంది. జజూన్‌లో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పోరాడేందుకు 'విశాల ఫ్రంట్' ఏర్పాటుకు కూడా ఫ్రెంచి కమ్యూనిస్టులు పిలుపిచ్చారు. ఫ్రాన్స్ చీకటి రోజుల్లో జీవిస్తున్నదని, దేశ ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని పరిరక్షించాలని దృఢంగా భావించే దేశ పౌరులందరినీ రెండవ రౌండ్ పోలింగ్ ఫలితాలు తీవ్రంగా అప్రమత్తం చేస్తున్నాయని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది.

-ఖాన్


## ఎవరెస్ట్‌ను అధిరోహించిన గురుకుల విద్యార్థులు



రా.వా.ప్రతినిధి-అమరావతి: రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు సత్తా చాటారు. ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించి రాష్ట్ర కీర్తిని దేశం నలుమూలల వ్యాపింపజేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శనివారం ఉదయం ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని అధిరోహించారు. అనంతరం వారు జాతీయ పతాకాన్ని, అంబేద్కర్ చిత్రపటం ముద్రించిన రాష్ట్ర-పాఠశాల పతాకాలను శిఖరంపై ఎగురవేశారు. దీంతో ఈ ముగ్గురు విద్యార్థులు కృష్ణారావు, సురేష్ బాబు, దుర్గారావును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి, రాష్ట్ర కీర్తి పతాకను ఎగురవేశారంటూ కితాబిచ్చారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట, కర్నూలు జిల్లా బెలగల్, తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లిలోని గిరిజన గురుకుల పాఠశాలలో వీరు సీనియర్ ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు.

## రాజధాని ప్రాంతంలో నూరుశాతం ఉత్తీర్ణత





రేష్మా , జుబేదాలు

రా.వా.ప్రతినిధి, రాయపూడి : స్థానిక జిల్లా పరిషత్ శ్రీ కృష్ణదేవరాయ హైస్కూల్‌లో 10 వతరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. టాపర్లుగా రేష్మా,జుబేదాలు 9.5 జిడిఎ తో ఉత్తమ ర్యాంకర్లుగా నిలిచారు. చదువు మీద ఆసక్తితో పల్లెటూరు వారైనప్పటికీ కష్టపడి చదవటం,తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. తుళ్లూరు మేరీమాత, గోల్డెన్ రూల్‌లో కూడా నూరుశాతం ఉత్తీర్ణత ఉంది.

# నీరు-చెట్టు పథకం పనుల పరిశీలన



**రా.వా.ప్రతినిధి,కోనసీమ-జీఎన్.రావ్ :** నీరు-చెట్టు పథకం క్రింద చేపట్టిన పనులన్నింటిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా నీటివనరులు మరియు డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. అమలాపురం డివిజన్‌లోని రాజోలు, మల్కిపురం, సఖినేటిపల్లి మండలంలోని డ్రైనేజీ మరియు జలవనరుల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న నీరు-చెట్టు అభివృద్ధి పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది పడిగట్టుకు సంబంధించి రూ.3కోట్ల 50లక్షలతో నోవా డ్రైయిన్. నేరెళ్ళచేడు డ్రైయిన్లకు చేపట్టిన స్లూయిజ్ పున:నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రాళ్ల కాలువ పనులను పరిశీలించి తదుపరి అంతర్వేది బీచ్ అన్నాచెల్లెల్ల గట్టును పరిశీలించి బీచ్ వద్ద పారిశుధ్యం సరిగా లేకపోవడం నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మల్కిపురం, లక్కవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రిలోని మెడికల్ స్టోర్‌లో మందుల స్టాకును పరిశీలించి, తదుపరి మెటర్నిటీ వార్డును పరిశీలించి బాలింతలకు అందుతున్న వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజోలు మండలం చింతలపల్లిలోని నీరు-చెట్టు క్రింద చింతపల్లి-1, 2 కాలువలకు రూ.4లక్షలతో చేపట్టిన పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే లక్కవరం పీహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని లక్కవరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. మామిడికుదురు మండలం పాశర్లపూడి వంతెన దిగువన రూ.1.2కోట్లతో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న బోటింగ్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ ప్రత్యేక అధికారి భీమశంకరం ఆదుర్రులో కూడా రూ.1కోటి 27లక్షలతో మరో బోటింగ్ పాయింట్ నిర్మాణంలో ఉన్నట్లు కలెక్టర్‌కు తెలియజేశారు. మల్కిపురం మండలం దిండి రిసార్ట్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అంతర్వేది రెవెన్యూ అతిథిగృహంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, పర్యాటకశాఖ ప్రత్యేకాధికారి భీమశంకరం, అంతర్వేది ఆలయ ఇన్‌ఛార్జ్ ఏసీ దేవుళ్ళు, రాజమండ్రి ఆర్‌జేసీ చంద్రశేఖర్‌ఆజాత్, సఖినేటిపల్లి, రాజోలు మండల తహసీల్దార్లు దివాకరరాజు, లక్ష్మీపతి, మామిడికుదురు మండలం తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ కార్తికేయమిశ్రా**

## స్వామివారికి ఊయల బహూకరణ



**రా.వా.ప్రతినిధి, కోనసీమ -జీఎన్.రావ్ :** అమలాపురంలో ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీచెన్నమల్లేశ్వరస్వామి వారికి సుమారు రూ. లక్ష విలువచేసే రోజ్ ఉడ్ ఊయలను ప్రముఖ వ్యాపారి రేపాక సత్యనారాయణ బహూకరించారు. స్వామి వారి కళ్యాణోత్సవాల్లో భాగంగా వసంత పూజ సమయంలో ఈ ఊయలను ఆలయ ఛైర్మన్ ముచ్చర్ల వెంకట రెడ్డినాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు చేతులు మీదుగా స్వామికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లా శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులు దున్నాల బాబి, గంధం శ్రీనుతో పాటు చెన్నకేశవస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు ఉద్దీశ వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు మాగాపు నాగబాబు, చంద్రమౌళి వీరభద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతిలో లిటిల్ ఫ్లవర్ విద్యార్ధుల హవా

**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** లిటిల్‌ఫ్లవర్ విద్యార్ధిని వి.నవ్య 10.10 సాధించింది. 9 పాయింట్లపైన 17మంది విద్యార్ధులు సాధించారు. 98శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ అభినందనలు తెలిపారు.

## ఛైర్మన్ బాబా ప్రసాద్ చలివేంద్రం ఏర్పాటు



**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** రామానాయుడుపేట, వెంకటేశ్వర డిగ్రీ కాలేజి ఎదురుగాగల వెంకటేశ్వర స్పోర్ట్స్ అండ్ గిఫ్ట్స్ ఆర్టికల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈకార్య క్రమంలో జునపూడి వెంకటేశ్వరరావు, ఫణి, సుబ్రహ్మణ్యం, ఎండూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు.

### కారుణ్య నియామకాల కౌన్సిలింగ్



**రా.వా.ప్రతినిధి- మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :**జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో కారుణ్య నియామకాల కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఆయా శాఖల ఖాళీల్లో అభ్యర్ధులను కేటాయించారు. సేవా కాలంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల, వారసులకు అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల మేరకు కారుణ్య నియమకాలు జరపవలసి ఉంటుందని, దీనిలో భాగంగా కారుణ్య నియామకాలకు అర్హులైన 15 మంది అభ్యర్ధులలో 14 మంది ఆఫీసు సబార్డినేటు ఉద్యోగాలు, ఒక్కరికి విఆర్వో ఉద్యోగం కల్పించినట్లు జాయింటు కలెక్టరు తెలిపారు. అభ్యర్ధులకు ముందుగా వివిధ శాఖల్లో ఖాళీల వివరాలు తెలియజేసి కౌన్సిలింగ్ నిర్వహించి ఆయా శాఖలకు కేటాయించి కారుణ్య నియమక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపట్టామని జాయింట్ కలెక్టరు తెలిపారు. కేటాయించిన అభ్యర్ధులకు ఆయా శాఖల త్వరలో నియమక పత్రాలు అందజేస్తారు.

## వైభవంగా చెన్నమల్లేశ్వరునికి వసంత పూజ



**రా.వా. ప్రతినిధి,కోనసీమ-జీఎన్.రావ్ :** పాంచాలపురాధీశ్వరుడైన ధృపద మహారాజు ప్రతిష్ఠించగా ప్రాచుర్యం పొందిన ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీచెన్నమల్లేశ్వరస్వామి ఆలయం. కేవలం ప్రదక్షిణ నమస్కారాలకే పరవశించి తలచిందే తడవుగా భక్తుల కోర్కెలను నెరవేర్చే ఆ స్వామి కళ్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 6వ తేదీ నుండి మొదలైన ఈ కళ్యాణోత్సవాల్లో భాగంగా 9వ తేది మంగళవారం రాత్రి వైశాఖ మాసం వసంత పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీచెన్నమల్లేశ్వర యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జరిపించిన ఈ వసంత పూజలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేసారు. బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సత్యనారాయణమూర్తి బ్రహ్మత్వమున స్వామి వారి కళ్యాణోత్సవాలను నిర్వహించారు. ఈ వసంత పూజ సందర్భంగా పాల్గొన్న భక్తజనులందరికి చెన్నమల్లేశ్వర యూత్ సభ్యులు విసినకర్రలు, మామిడి పండ్లు, పనస వంటి ఫలాలను ప్రసాదంగా అందరికి పంచారు. స్వామి వారి కళ్యాణాన్ని వంటెద్దు మహేంద్ర దంపతులు జరిపించగా వసంత పూజను అక్కడి యూత్ నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ముచ్చర్ల వెంకటరెడ్డినాయుడు, దాత నల్లా శ్రీధర్, ప్రముఖ వ్యాపారి రేపాక సత్యనారాయణతో పాటు ధర్మకర్తలు దున్నాల బాబి, గంధం శ్రీను, రేకపల్లి వరప్రసాద్, చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు ఉద్దీశ వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు చంద్రమౌళి వీరభద్రశర్మ, మాగాపు నాగబాబు, చంద్రమౌళి చంటితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పానకం పంచారు.

## 23న టీటీపీ మినీ మహానాడు

**నగరంపాలెం :** జిల్లా టీడీపీ మినీ మహానాడు 23వ తేదీన శ్రీవేంకటేశ్వర విజ్ఞానం మందిరంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజేయులు తెలిపారు. బృందావన్‌గార్డెన్స్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా 20న జిల్లా కమిటీ, 21న అనుబంధ విభాగాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మినీ మహానాడులో మంత్రులు అయ్యన్నపాత్రుడు, పరిటాల సునీత, సిద్ధా రాఘవరావు, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

**పలు కమిటీల ఏర్పాటు :**

మినీ మహానాడును విజయవంతం చేసేందుకు టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు కమిటీలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ హిదాయత్, మద్దాళి గిరిధర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, లాల్ వజీర్, మాజీ మంత్రి శనక్కాయల అరుణ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నియామకం

**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ప్రారంభించబడిన మాతాశిశు ఆరోగ్య విభాగంలో అవసరమైన గైనకాలజిస్టు, ఎనస్టీషియన్ పోస్టులకు వైద్యులను ఎంపిక చేసి జిల్లా కలెక్టరుకు ఉత్తర్వులు ఇచ్చారని మెడికల్ సూపరిండెంట్ డా.ఎంజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేది జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం జిల్లా కేంద్రం ఆసుపత్రి సందర్శించిన సంధర్బంలో మాతా శిశువిభాగంలో వైద్యులు,సిబ్బది కొరతను గుర్తించి ఈ మేరకు జిల్లా కలెక్టరు మచిలీపట్నం, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయుటకు 7గురు గైనకాలజిస్టులను ఇద్దరు ఎనస్టీషియన్స్‌ను ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అంతేకాకుండా జిల్లా కేంద్ర ఆసుపత్రి మచిలీపట్నంలో పనిచేయుటకు ముగ్గురు స్పెషలిస్టు వైద్యులను కూడా ఎంపిక చేసి ఉత్వర్వులు ఇచ్చారని డా.జయకుమార్ తెలిపారు. రోగులకు అవసరమైన అత్యవసర మందులు, పరికరాలు కోనుగోలుకు సీనియర్ వైద్యులతో జాయింటు కలెక్టరు అధ్యక్షతన కమిటాని కలెక్టరు నియమించారని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించారని తెలిపారు.

## ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షునిగా చిలకా విజయ్‌కుమార్ ఎన్నిక



**రా.వా.ప్రతినిధి-రాయపూడి :** ఎం.ఆర్.పి. ఎస్. సంస్థాగత ఎన్నికలు తుళ్లూరు మండల కేంద్రంలో జరిగాయి. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి దొండపాటి సుధాకర్ అధ్యక్షతన మండలఇన్‌ఛార్జిపల్లె పోగు రాజారావు ఆధ్వర్యంలో తుళ్లూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యవర్గ ఎన్నిక నిర్వహించటం జరిగింది.

ఈకార్యక్రమంలోహరిచంద్రపురం,దొండపాడు,వడ్ల మాను నెక్కల్లు, అనంతవరం, ఉద్దండ్రాయిని పాలెం, వెంకటపాలెం, రాయపూడి, లింగాయపాలెం, తుళ్లూరు, పెదపరిమి, నేలపాడు గ్రామాల ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పాల్గొని తుళ్లూరు మండల ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షునిగా రాయపూడి గ్రామానికి చెందిన చిలకా విజయ్ కుమార్ మాదిగను ఎన్నుకోవటం జరిగింది. అధికార ప్రతినిధిగా పులిదాసు మాదిగ (మందడం), ఉపాధ్యక్షునిగా చలివేంద్రం సురేష్ మాదిగ,(వెలగపూడి),ప్రధాన కార్యదర్శిగా మట్టి కొయ్య పెద అనందరావు మాదిగ హరిచంద్రపురం కార్యదర్శిగాపులిప్రభుదాసుమాదిగ,(వెంకటపాలెం) కొశాధికారిగా పులి ప్రకాశరావు మాదిగ (ఉద్దండ్రాయపాలెం)ను కార్యవర్గ సభ్యులుగా పత్రా (నాగలింగం మాదిగ పెదపరిమి) అంకెల వెంకట సుబ్బయ్య మాదిగ (దొండపాడు)పాటి బండ్ల రామారావు మాదిగ వడ్లమాను మేకల మరియన్, మాదిగ (అనంతవరం)ను ఎన్నిక కావడం జరిగింది.

# అభినవ భగీరథుడు కేఎల్ రావు

(మే18న వర్థంతి సందర్భంగా)

**డా.** కానూరి లక్ష్మణరావు (1902, జూన్6–మే 18) ప్రముఖ ఇంజనీరు, రాజకీయ నాయకుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాకారం కావడానికి ఈయన కృషి చేశాడు. పదవీ విరమణ చేసాక కేంద్రములో నెహ్రూ మంత్రిర్గములో నీటిపారుదల శాఖా మంత్రిగా కూడా పనిచేసాడు. 1972 లో గంగా కావేరి అను సంధానాన్ని ప్రతి పాదించినది ఈయనే. లక్ష్మణరావు 1902, జూన్ 6 కంకిపాడు గ్రామములో జన్మించాడు.

ఈయన తండ్రి గ్రామ కరణము. చిన్ననాటి నుంచే ఈయన ప్రతి భావంతమైన విద్యార్థిగా పేరు తెచ్చుకొన్నాడు. మద్రాసు విశ్వవిద్యాలయములో ఇంజనీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి గిండీ పోస్టుగ్రాడ్యుయెట్ చేశాడు. ఇంజనీరింగు కళాశాల నుంచి ఇంజనీరింగులో పనిచేశాడు. పోస్టుగ్రాడ్యుయేట్ చేశారు. ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్ సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తి ఈయనే కొన్ని రోజులు రంగూన్ లో ప్రొఫెసర్ గా పనిచేసి ఆ తరువాత ఇంగ్లండు లోని బర్మింగ్‌హాం యూనివర్శిటీ నుండి డాక్టరేట్ ను పొందాడు. ఈయన ఇంగ్లండులో అసిస్టెంటు ప్రొఫెసరుగా పనిచేశాడు. ఆ కాలములో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ మరియు రీఇన్‌ఫోర్స్‌డ్ కంక్రీటు అను పుస్తకము రచించాడు. 1946లో భారత దేశము తిరిగివచ్చి మద్రాసు ప్రభూత్వములో డిజైన్ ఇంజనీరుగా పనిచేశాడు. 1950 లో ఢిల్లీలో విద్యుత్ కమీషనులో డైరక్టరు (డిజైన్స్) పదవిని నిర్వహించాడు. 1954 లో చీఫ్ ఇంజనీరుగా ఉన్నతి పొందారు. ఈయన కేంద్ర వేర్‌హౌసింగ్ కార్పోరేషన్‌లో సభ్యుడు 1962 నుండి1977 వరకు మూడు సార్లువిజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రేసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనాడు ఈయన నెహ్రూలాల్ బహదూర్ శాస్త్రి ఇందిరా గాంధీల మంత్రివర్గము×లలో పది సంవత్సరాల పాటు కేంద్ర నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తే శాఖా మంత్రిగా పనిచేశాడు కేంద్ర మంత్రిగా ఉన్న కాలములో లనేక జలవిద్యుచ్ఛక్తే నీటిపారుదల ప్రాజెక్టుల రూపకల్పన చేశాడు ప్రపంచములోనే అతిపెద్ద మట్టితో కట్టిన ఆనకట్ట నాగార్జునసాగర్ ఈయన రూపకల్పన చేసినదే మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికా కాలములలో ఈయన నాగార్జున సాగర్, దిగువ భవానీ మాలంపుయ కోసి హీరాకుడ్, చంబల్, ఫరక్కా శ్రీశైలం తుంగభద్ర ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడు ఈయన స్మఅత్యర్థము పులిచింతల ప్రాజెక్టు కు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామకరణము చేయబడినది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమము.

**కె.ఎల్.రావు ప్రతిపాదనలు : నదులపై భారీ డ్యాములకు బదులు బ్యారేజీలు మినీ రిజర్వాయర్‌లు విస్తృతంగా కట్టాలనీ కరకట్టలనే నాలుగు ప్రతి పాధించారు.**

**పురస్కారాలు : 1960లో ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ఆఫ్ ఇంజనీరింగ్ గౌరవ పట్టాను ప్రదానం చేసింది. 1963 లో కేంద్రప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారాన్ని ఇచ్చింది. ఇంజనీరుగా చేసిన విశిష్టసేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కారం లభించింది.**



## 16 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు

**రా.వా ప్రతినిధి– విజయవాడ:** ఈ నెల 16నుండి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరుగునున్నాయి. జీఎస్టీ బిల్లును పార్లమెంట్ ఆమోదించిన నేపథ్యంలో అన్ని రాష్ట్రలు కూడా దీనికి ఆమోదం తెలపాల్సి వుంది. ఇందుకోసం ఈ నెల 16న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమామేశం నిర్వహించాలని అదేరోజు ఉదయం 9.45 నిముషాలకు జరిగే బిజినెస్ అడ్వయిజరీ కౌన్సిల్ (బీఏసీ) సమామేశంలో శాసనసభ ఎన్నిరోజులు జరపాలనేదానిపై నిర్ణయం జరుగుతుంది ఒకరోజు లేదా రెండురోజు నిర్వహించే ఆవకాశం వుంది. అయితే ప్రత్యేక సమావేశాల్లో జీఎస్టీ బిల్లుతోపాటు మరికొన్ని ముఖ్యమైన బిల్లులు కూడా ప్రవేశపెట్టే అవకశాం వుంది.

## ప్రతి ఆదివారం పెట్రోలు బంకులకు సెలవు

### 15వ తేదీ నుంచి పనివేళల్లో మార్పులు

**రా.వా. ప్రతినిధి– విజయవాడ :** అపూర్వ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ , దేశ వ్యాప్తంగా పెట్రోలు బంకుల పనిదినాలు తగ్గించుకోవడంతో పాటు, పనివేళలను కూడా మార్చుకుంటున్నట్లు కృష్ణాజిల్లా పెట్రోలు, డీజిల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుంచు నరసింహారావు తెలిపారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్స్ కమీషన్ ప్రతి ఆరు నెలలకు పెంచాలని అడుగుతున్నా, ఐదు, పది పైసలు మాత్రమే పెంచుతూ వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బంకులను మూసివేయకుండా తమ నిరసనను తెలియజేయడంతోపాటు తమ ఖర్చులు, నిర్వహణ వ్యయాలను తగ్గించుకునేందుకు నిర్ణయించామన్నారు. మే 14 వ తేది నుంచి ప్రతి ఆదివారం పెట్రోలు బంకులకు సెలవు పాటిస్తున్నట్లు ప్రకటించారు. మే 15వ తేది సోమవారం నుంచి ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పెట్రోలు, డీజిల్ అమ్మకాలు .జరుపుతామని పేర్కొన్నారు.

# 2 లక్షల ఐటీ ఉద్యోగాలు ఊస్టింగ్

**బెంగళూరు :** ఐటీ రంగంలో 2లక్షల ఉద్యోగాలు కోల్పోయే అవకాశలు ఉన్నాయి. యాంత్రికరణ, వాణిజ్యనమూనాలలో మార్పు, అమెరికా తదితర దేశాలు వీసా విధానంలో మార్పులు చేయడం వంటి కారణాలతో ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజంట్ తదితర సంస్థలుసైతం వేలాదిమంది ఉద్యోగులను తొలగించడం ద్వారా వ్యయాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. ఉద్యోగంనుండి తొలగించేందుకు సంకేతంద్వారా పింక్ స్లిప్పులను ఉద్యోగులకు అందజేస్తున్నాయి. రిక్రూట్‌మెంట్ సంస్థకు చెందిన ఒక సీఈఓ మాట్లాడుతూ, 2018 మార్చి నాటికి ఇటి రంగంలో దాదాపు 2 లక్షల ఉద్యోగాలు అదృశ్యమవుతాయని వ్యాఖ్యానించారు. భారత ఐటి సంస్థలు అందించేందుకు గతంలోవలే అధిక విలువను చెల్లించేందుకు ఇష్టపడటంలేదనీ ఆయన వెల్లడించారు. ఫలితంగా మార్కెట్లన్నీ మాంధ్యంలోకి జారిపోయాయి. దీంతో ఉద్యోగులపైన చేసే ఖర్చును 60 శాతం మేర తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. గతంలో వలే ఉద్యోగులు ఒక సంస్థనుంచి మరో సంస్థకు లేదా ఉన్నత చదువులకు ఇతర దేశాలకు వెళ్లడంవంటి అవకాశాలు తరగిపోతున్నాయి. అంతేకాదు.. ప్రసుత్తం పనిచేస్తున్న చోటినుండి మరో సంస్థకు మారడానికి కూడా ఎక్కువమంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగ్నిజెంట్ ఏడాదికి రూ.20 లక్షలు ఆపైన ప్యాకేజీపై పనిచేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా వైదొలగాలనీ, వారికి 3 లేదా 6 లేదా 9నెలల వేతనాలు ఇస్తామని కుడా చెబుతున్నాయి. యాంత్రీకరణ ద్వారా తక్కు మంది ఉద్యోగులతో పనిచేయించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

# బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు తక్షణమే వేతన సవరణ

**రా.వా.ప్రతినిధి–గుంటూరు :** బీఎస్ఎన్ఎల్ ఉద్యోగలకు 2017 జనవరిలో వేతన సవరణ జరగాల్సి ఉండగా ఇంతవరకు జరలేదని తక్షణమే వేతన సవరణ చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ (ఎన్ఎఫ్‌టీఈ–బీఎస్ఎన్ఎల్) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖరరావు డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలిం గంభవన్‌లో ఎన్ఎఫ్‌టీఈ జిల్లా కార్యవర్గ సమామేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రశేఖరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు వేతన సవరణ చేసిన కేంద్రం పబ్లిక్ సెక్టార్‌లో పనిచేసే ఉద్యోగులకు చేయకపోవడం దారుణమన్నారు. దేశంలోని కార్పొరేట్ సెక్టార్‌ను అణచివేయడానికి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. దానిలో భాగంగానే ప్రభుత్వం పే కమిటీని వేయడం లేదన్నారు. నీతిఆయోగ్ సిఫార్పులను నిలువుదల చేయాలని బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక టవర్ కంపెనీ ఏర్పటును ఆపాలని డిమాండ్ చేశారు. వేతన సవరణపై గత నెలలో విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు జరిగిదని, ఫెడరేషన్ జాతియ ప్రధాన కార్యదర్శి చందేశ్వరసంగ్, ఏపి ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు సీపీఐ రాష్ట్ర నాయకులు జల్లి విల్సన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్.రవీంద్రనాథ్ బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజరు కె.దామోదరరావు తది తరులు సదస్సులో పాల్గొని వేతన సవరణకు సంబంధించి పలుతీర్మానాలను ఢిల్లీకి పంపించిన విషయాన్ని గుర్తుచేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ రక్షించుకునేందుకు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యలిమించాల్సిన అవసరం ఉందన్నారు టెలికం రంగంలోకి కార్పొరేట్ కంపెనీల ప్రమేశాన్ని నిరోధించాలన్నారు. ఉద్యోగుల రక్షణ కోసం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను అమలు చేయించుకోవడం కోసం ఐక్య ఉద్యమాల ఆవశ్యకత ఉందన్నారు కేంద్రంలో బీజేపీ అధికారాన్ని చేపట్టిన తరువాత కార్మికవర్గంపై ముప్పేట దాడికి పూనుకుందని కుల మత విద్వేషాలను రెచ్చగొట్టి కార్మిక ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాడానికి చూస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూని యన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె. అంజయ్య, జిల్లా కార్యదర్శి కె. పూర్ణచంద్రరావు, అధ్యక్షుడు నరసయ్య, కోశాధికారి కె. జగన్, కె. వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ముసుమారు రమేష్‌బాబు పాల్గొన్నారు.

# దార్శినిక ప్రధాని రాజీవ్‌గాంధీ

(మే 21 వర్థంతి సందర్భంగా)



**రాజీవ్ గాంధీ (అగష్టు 1944 – 21 మే 1991)** 1984 నుండి 1986 అతను తన తల్లి ప్రధానమంత్రి ఇందిరా మహాత్మా గాంధీ 1984 హత్య తర్వాత ఎనికైన పిన్న వయస్సుగల భారత ప్రధానమంత్రి. 1980 లో ఒక విమానం ప్రమాదంలో సంజయ్ మరణానంతరం, రాజీవ్ గాంధీ అయిష్టంగానే ఇందిరా ప్రోద్బలంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తరువాత సంవత్సరం ఆతను తన సోదరుడి పార్లమెంటరీ సీటు అమేథీ గెలిచింది లోక్ సభ దిగువ భారతదేశం యొక్క పార్లమెంట్ హౌస్ యొక్క సభ్యుడు అయ్యారు. తన రాజకీయ వస్త్రధారణ భాగంగా, రాజీవ్ కంగ్రెసు ప్రధాన కార్యదర్శి చేసింది. మరియు 1982 ఆసియా క్రీడలలో నిర్వహించడంలో ముఖ్యమెక్కన బాధ్యతను అప్పగించారు. 31 అక్టోబర్ 1984 న ఉదయం అతని తల్లి అంగరక్షకులు ద్వారా హత్య తరువాత రాజీవ్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా 411 సీట్లు గెలుచుకుంది. 1991లో భాతర ప్రభుత్వం మరణానంతరం రాజీవ్ గాందీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ప్రధానం చేశారు. ఎన్నికల నిమిత్తం తమిళనాడులోని పెరంబూరులో బహిరంగ సభలో ప్రసగించేందుకు వెళుతుండగా తమిళ ఎల్‌టీటీఈ జరిపిన అత్మాహుతి దాడిలో మే 21, 1991లో మరణించారు.


# ఇకపై హాస్టళ్లకు సన్న బియ్యం..

**రాష్ట్ర సాంఘిక శాఖ డైరెక్టరు రామారావు**

**ఏలూరు :** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లకు నాణ్యమైన నిత్యావసర సరుకులన్నీ నేరుగా సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు ఎవరికివారు కొలుగోలు చేయడంతో నాణ్యమైన వస్తువుల సరఫరా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్స్ తోపాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా అవసరమైన సరుకులను స్థానికంగా సేకరించి అక్కడికక్కడే ఆయా హాసళ్లకూ చేర్చేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళికను చేపట్టిందని రామారావు చెప్పారు. ఈ ప్రణాళిక విజయ వంతంగా అమలు చేయడానికి ప్రయోగాత్మకంగా ఈ ఏడాది పశ్చిమ గోదావరి జిల్లాను ఎంపిక చేస్తామని, తొలిదశలో 5 రకాల నిత్యావసర సరకులను హాస్టళ్లకు చేరుస్తామని నాణ్యమైన వంట నూనె, కందిపప్పు , వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పటిష్ఠవంతంగా అమలుచేస్తామని ఆయన చెప్పారు. ఈ సరకులతోపాటు నాణ్యమైన చింతపండు, పసుపు, కారం, మిర్చి గిరిజన సహకార సొసైటీల ద్వారా హోల్ సేల్ ధరలకే కొనుగోలు చేసి హాస్టళ్లకు నేరుగా చేరుస్తామని రామారావు చెప్పారు. మండల స్థాయి స్టాక్ పాయింట్లలో ఈమేరకు కందిపప్పు, వంటనూనె, బియ్యం, పంచదార, ఉప్పు నిల్వలను ఉంచుతామని, ఎప్పుడు ఏహాస్టళ్లకు ఎంత సరకు అవసరమో గుర్తించి వాటిని చేరుస్తామన్నారు. జిల్లాకలెక్టర్ , జాయింట్ కలెక్టరు, సాంఘికసంక్షేమశాఖ , బీసీ సంక్షేమాధికారి తదితరులు పాల్గొన్నారు.

# నగర్ ఇనచ్ఛార్జి కమిషనర్‌గా అనూరాధ

**రిలీవ్ అయిన నాగలక్ష్మీ**



**రా.వా.ప్రతినిధి – గుంటూరు :** గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలతో చల్లా అనూరాధను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఆమె ప్రస్తుత కమిషనర్ నాగలక్ష్మీ నుంచి వెంటనే బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా ప్రభుత్వం నాగలక్ష్మీని ప్రకాశం జిల్లా సంయుక్త పాలనాధికారిగా నియమించింది. ఆమె స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌ను ఎవరినీ నియమించలేదు. నాగలక్ష్మీ శుక్రవారం కమిషనర్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతో వెంటనే ప్రభుత్వం నగరపాలకను పర్యవేక్షించటానికి గుంటూరు జోన్ పురపాలకశాఖ ప్రాంతీయ సంచాలకులుగా పనిచేస్తున్న అనూరాధను తిరిగి ఉత్తర్వులు ఇచ్చే దాకా కమిషనర్‌గా కొనసాగాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. గతంలో అనూరాధ ఆరు నెలల పాటు కమిషనర్‌గా పనిచేశారు. ఆమె హయాంలో స్వర్ణభారతినగర్‌లో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం చేయించి అక్కడ పేదలకు మలమూత్ర విసర్జనకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టారు. అదేవిధంగా నగరంలోని కంకరగుట్టపై వంతెన సుందరీకరణ పనులు ఆమె హయాంలోనే జరిగాయి. నగరంలో సమస్యలు, పారిశుద్ధ్యంపై ఆమెకు అనుభవం ఉంది. గతంలో పనిచేసినట్లు వేకువజామునే పారిశుద్ధ్యంపై కార్మికులు విధుల్లో హాజరై తెల్లవారే సరికి నగరం మొత్తం శుభ్రం చేసి ప్రజలు వ్యాధుల బారినపడకుండా చేయటమే తన తొలి ప్రాధాన్యాంశంగా అనూరాధ అన్నారు.





## భోజన ప్రియులకు నోరూరించే వంటకాలు

**బిర్యానీలు:** చికెన్ దమ్ బిర్యాని, చికెన్ స్పెషల్ బిర్యాని, 3,చికెన్ ఫై పిస్ బిర్యాని, మటన్ బిర్యాని, స్పెషల్ మటన్ బిర్యాని, నాటు కోడి బిర్యాని, స్పెషల్ నాటు కోడి బిర్యాని, ఫ్రాన్స్ బిర్యాని, స్పెషల్ ఫ్రాన్స్ బిర్యాని, ఎగ్ బిర్యాని, వెజ్ బిర్యాని, బిర్యాని రైస్, వింగ్స్ బిర్యాని, ఫిష్ బిర్యాని, పన్నీర్ బిర్యాని, మొగలాయి బిర్యాని, మౌర్య స్పెషల్ చికెన్ బిర్యాని, మౌర్య స్పెషల్ మటన్ బిర్యాని.

**ఫ్రైడ్ రైస్‌లు:** వెజ్‌ఫ్రైడ్ రైస్, ఎగ్ ఫ్రైడ్ రైస్, చికెన్‌ఫ్రైడ్‌రైస్, స్పెషల్ చికెన్‌ఫ్రైడ్ రైస్, నాన్ వెజ్ మిక్సిడ్ ఫ్రైడ్ రైస్, మటన్ ఫ్రైడ్ రైస్, జీరాఫ్రైడ్ రైస్, కర్డ్ రైస్

**చికెన్ స్నాక్స్:** క్ర్వైల్స్, చిల్లిచికెన్, చికెన్ 65, చికెన్ ఫై బి.ఎల్, చికెన్ వింగ్స్, చికెన్ మంచూరియా, చికెన్ మాజెస్టిక్, చికెన్ 555, ఆర్ ఆర్ చికెన్, పెప్పర్ చికెన్, జింజర్ చికెన్, తందూరి చికెన్, గార్లిక్ చికెన్, చికెన్ ఫై బోన్స్, చికెన్ బోన్ రోస్ట్, చికెన్ పకోడి, రేష్మి పకోడి, కల్మి కబాబ్, మౌర్య స్పెషల్, చికెన్ టిక్కా, కాజు చికెన్,

**మటన్ ఐటమ్స్:** మటన్ ఫై, మటన్ రోస్ట్, మటన్ కర్రీ, ఆంధ్రా మటన్

**నాటుకోడి ఐటమ్స్:** నాటుకోడి ఫై, నాటుకోడి కర్రీ, నాటుకోడి మసాల.

**ప్రాస్ ఐటమ్స్:** ప్రాన్స్‌ఫై, చిల్లీ ప్రాన్స్, లూజ్ ప్రాన్స్, ప్రాన్స్ మంచూరియా, ప్రాన్స్ కర్రీ, ప్రాన్ మసాలా, జింజర్ ప్రాన్

**చికెన్ కర్రీస్:** ఆంధ్రచికెన్ బోన్‌లెస్, ఆంధ్ర చికెన్ బోన్స్, చికెన్ కర్రీ బి.ఎల్

**ఫిష్ ఐటమ్స్ , వెజ్ స్నాక్స్, ఎగ్ ఐటమ్స్, రోటిస్,వెజ్ కర్రీస్,ఫ్యామిలీ ప్యాక్‌లు డ్రింగ్స్, హాఫ్ ప్లాట్స్ లాంటి ఎన్నో రుచులు మీ మనస్సును దోస్తాయి.**






## శ్రీ లక్ష్మి మౌర్య
### ఏ.సి. ఫ్యామిలీ రెస్టారెంట్

కుటుబంతో లేదా బందుమిత్రులతో సరదాగా గడపాలని మంచి భోజనం చేయాలని కోరుకునేవారు ఇకపై గుంటూరు / విజయవాడలకు వెళ్లనక్కర్లేదు. రాజధానిలోని సచివాలయానికి అతి సమీపంలో లక్ష్మీ మౌర్య ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ప్రారంభించారు. స్వచ్ఛమైన ఆంధ్రా భోజనంలో 16 రకాల శాఖాహార వంటకాలు, 150 మాంసాహార వంటకాలు ఉంటాయని హోటల్ నిర్వాహకుడు ఆలూరి సురేష్ తెలిపారు. మా హోటల్ ఆధ్వర్యంలో కేటరింగ్ కూడా ప్రారంభించామన్నారు. స్థానిక వ్యాపారస్తులు, సచివాలయ ఉద్యోగులు క్యాటరింగ్ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. ప్రతిరోజూ భోజనంలో వెరైటీలు ఉంటాయని, రెస్టారెంట్ నిర్వహణలో 12 ఏళ్ల అనుభవం ఉందన్నారు. రాజధాని ప్రాంతం జూపూడిలో కూడా రెస్టారెంట్ ఉందన్నారు. మా ఈ సంస్థ ద్వారా 440 మందికి ఉపాధికల్పిస్తున్నామన్నారు. ఉద్యోగ, వ్యాపార పనుల నిమిత్తమై రాజధాని ప్రాంతానికి వచ్చిన వారికోసం 10 ఏసీ రూములు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి బాటలతో తాము కూడా భాగస్వామ్యం అవ్వాలనే నమ్మకంతో దాబా కమ్ గార్డెన్ రెస్టారెంట్ ప్రారంభించామన్నారు. కస్టమర్లకు ఆహ్లాదానిచ్చే గార్డెన్ మొక్కలను ప్రత్యేకంగా యానాం నుంచి తెప్పించి సుందరీకరించామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే రేట్లతో పసందైన వంటకాలు అందించడం మా ప్రత్యేకతని సురేష్ తెలిపారు.


# ఉత్తరకొరియాలో పర్యటిస్తా...

## దక్షిణకొరియా నూతన అధ్యక్షుడు మూన్ ప్రకటన

**సియోల్ :** ప్రపంచ దేశాల్లోని ఉద్రిక్త పరిస్థితులను తగ్గించడానికి దక్షిణకొరియా నూతనాధ్యక్షుడు ప్రయత్నాలు చేపడుతున్నారు. త్వరలో తన ప్రత్యర్థి దేశమైన ఉత్తరకొరియాలో పర్యటించి ఆదేశ నాయకుల దక్షిణకొరియా అధ్యక్షుడుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన మూన్‌జా-ఇన్ ప్రకటించారు. జరిగిన ఎన్నికలో 41.4 శాతం ఓట్లతో మూన్ గెలుపొందారు. అమెరికాకు బద్ధశుత్రువుగావున్న ఉత్తర కొరియాలో మూన్ పర్యటించినట్లయితే దక్షిణ కొరియా, వాషింగ్టన్ మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశంవుంది. ఉదారవాది అయిన మూన్ దశాబ్దకాలం తరువాత దేశాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. అమెరికా, చైనాలతోను చర్చలు జరుపుతానని కూడా ఆయన వెల్లడించారు. అయినప్పటికీ ట్రంప్‌తో విభేదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. దాదాపు 8 సంవత్సరాలుగా అమెరికా, దక్షిణ కొరియా మధ్య గట్టి బంధం కొనసాగుతోంది. దక్షిణ కొరియాలో అమెరికా క్షిపణి విధ్వంసక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడంపై కూడా మూన్ అసంతృప్తిగా ఉన్నారు. మూన్ గెలుపువల్ల రెండు కొరియాలమధ్య ఉద్రిక్తతలు నడలే అవకాశం ఉందని భావిస్తున్నారు. 2000 సంవత్సరంలో మూన్ సన్‌షైన్ పాలసీని అనుసరించారు. అమెరికా ఏర్పాటు చేసిన థాడ్ వ్యవస్థ శక్తివంతమైన రాడార్లను కలిగివుంటుంది సైతం పసిగట్టే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో అమెరికా ఒక ఉత్తర కొరియాపైన చర్య తీసుకోవాలని భావించింది. ప్రమాణ స్వీకార అనంతరం మూన్ మాట్లాడుతూ కొరియా



ద్వీపకల్పంలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్ది శాంతి నెలకొనేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే జాతీయ భద్రతావ్యవస్థలో నెలకొనివున్న సంక్షోభాన్ని కూడా పరిష్కరిస్తానని అన్నారు. శాంతి కోసమే ఉత్తరకొరియాతో చర్చలు జరుపుతానన్నారు. వాషింగ్టన్, బీజింగ్, టోక్యో నగరాలలోను పర్యటిస్తానని ఆయన వెల్లడించారు. మాజీ అధ్యక్షురాలు పార్క్ యెహై అవినీతి ఆరోపణలపై పదివీచ్చుతురాలు కావడంతో అధ్యక్ష పదవికి ఎన్నికల నిర్వహించవలసిన వచ్చింది. మూన్ తన మొదటి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రిగా లీనక్- యాన్‌ను ఆయన ప్రతిపాదించారు. ప్రధాన మంత్రిని పార్లమెంటు ఆమోదించవలసిన ఉంటుంది. ప్రస్తుతం తాత్కాలిక ప్రధానిగా వాంగ్‌క్యోఅన్ పనిచేస్తున్నారు. ఉత్తరకొరియా నుంచి శరణార్థులుగా దక్షిణ కొరియాకు వచ్చిన దంపతుల కుమారుడు మూన్. 1970లలో అనాటి సైనిక పాలకుడు పార్క్ చింగ్ హీ (గుయన్‌హై తండ్రి) పాలనకు వ్యతిరేకింగా జరిగిన ప్రదర్శనకు నాయకత్వం వహించిన మూన్‌ను జైలులో పెట్టారు. దక్షిణకొరియా ప్రత్యేక దళాలలో పనిచేసిన అనంతరం ఆయన మానవ హక్కుల లాయర్‌గా తన సేవలందించారు. మూన్ సతీమణి కిమ్ జంగ్ సుఖ్.. మూన్ మధ్యేయవాద వామపక్ష డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు 2012లో పార్క్‌గుయెన్‌హైతో పోటీచేసి ఓడి పోయారు.

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18